గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 219, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 17 - సెప్టెంబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఒకేసారి ఆరు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ

- ఝార్ఖండ్ లో పర్యటించిన ప్రధాని మోదీ
- టాటానగర్-పాట్నా వందేభారత్ రైలుకు టాటా నగర్ లో ప్రారంభోత్సవం
- అదే సమయంలో మిగతా ఐదు రైళ్లకు వర్చువల్ గా ప్రారంభోత్సవం



2

## కూలిన మూడంతస్తుల భవనం... 10 మంది సజీవ సమాధి

- ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఘటన
- కూలిన 50 ఏళ్ల నాటి శిథిల భవనం
- మృతుల్లో ఆరుగురు చిన్నారులు
- మరో ఐదుగురి పరిస్థితి విషమం



2

## రెండ్రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా : అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన

- ఈ ఉదయం పార్టీ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించిన కేజ్రీవాల్
- పార్టీ కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు
- హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ప్రచారంపై పార్టీ నేతలతో చర్చ
- ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడుగుతానని, తాను నిజాయతీపరుడినైతే ఓట్లు వేస్తారన్న కేజ్రీవాల్



2

# నామినేటెడ్ పోస్టులు ఖరారు - వీరికి కీలక పదవులు..!!



- మూడు పార్టీలకు రాష్ట్ర స్థాయి పదవులను ఖరారు చేసేందుకు కీలక నిర్ణయం
- నామినేటెడ్ పదవుల భర్తీకి రంగం సిద్ధమవుతోంది
- కూటమికి 164 మంది ఎమ్మెల్యేలు ఉండగా, నియోజకవర్గాన్ని ఓ యూనిట్‌గా
- రాష్ట్రంలో 90 వరకు కార్పొరేషన్లు ఉండగా వాటి చైర్మన్లు, అందులో మెంబర్లు కలిసి వందల్లోనే పోస్టులు ఉన్నాయి

అమరావతి : ఏపీలో నామినేటెడ్ పదవుల ప్రకటనకు రంగం సిద్ధమైంది. తుది కసరత్తు జరుగుతోంది. మూడు పార్టీలకు రాష్ట్ర స్థాయి పదవులను ఖరారు చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు.

## రైతుల ఖాతాల్లోకి ప్రభుత్వం రూ 10 వేలు జమ..!!



- రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తాం
- వరదలతో నష్టపోయిన రైతాంగానికి ఆర్థిక సాయం పైన ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసింది

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరదలతో నష్టపోయిన

# హైడ్రా.. ఇక, అంకుశమే: ఆరు వారాల్లో చట్టం!

2లో



- చట్టబద్ధం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని సర్కారు ప్రయత్నిస్తోంది
- చట్టబద్ధతపై మాత్రం ఇంకా ప్రశ్నలు మిగిలే ఉన్నాయి
- సో.. దీనికి పవర్స్ ఉన్నాయన్నది అధికారుల వాదన
- సర్కారు మాత్రం హైడ్రాను చట్టబద్ధమైనదేనని చెబుతోంది

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఆక్ర మణలను కూల్చి వేస్తూ.. సం చల నం సృష్టిస్తున్న 'హైడ్రా' ఇకపై మ రింత దూకుడుగా వ్యవ హరించే

## అధికారంలోకి వచ్చాక గంటలోపల బీహార్ లో మద్యపాన నిషేధం ఎత్తివేస్తాం..



2లో

- తేజస్వీ యాదవ్ యాత్రపై వ్యంగ్యంగా స్పందించిన పీకే
- తొమ్మిదో తరగతి ఫెయిలైన లీడర్ బీహార్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నాడని సెటైర్
- ఆర్జేడీ, జేడీయూ రెండూ బీహార్ ను ముంచేశాయని వ్యాఖ్య

ఢిల్లీ : బీహార్ లో మద్యనిషేధం అవసరంలేదని, తాము అధికారంలోకి వచ్చిన గంటలోపల

# రేవంత్.. వైఎస్సార్ పాలనను కాపీ కొట్టు.. చంద్రబాబుని కాదు..

- వైఎస్సార్ నిత్యం పేదల కోసం ఆలోచించే వ్యక్తి అని అందరూ చెబుతుంటారు
- అధికారంలో ఉన్నన్ని రోజులు ఆయన పేదల పథకాల కోసం ఆలోచించారు
- పదేళ్ల పాటు అటు ఏపీలోనూ, ఇటు తెలంగాణలోనూ పార్టీ కష్టాలనే చవిచూడాల్సి వచ్చింది
- వైఎస్సార్, చంద్రబాబు పాలనను పోల్చిచెబుతున్నారని టాక్ నడుస్తోంది



అమరావతి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన పాలన మరువలేనిది. ఉమ్మడి రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ ఇప్పటికీ ఆయనకు అభిమానులు అలానే ఉన్నారని చెప్పాలి.

## పరిపాలన మీకు మాత్రమే తెలుసని అనుకోవద్దు: కేటీఆర్ పై పొన్నం ప్రభాకర్ విమర్శలు



2

- నేడు కరీంనగర్ లో గణేశ్ నిమజ్జనం
- మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం
- శాంతి భద్రతలు ఉండరాదని కేటీఆర్ కోరు కుంటు న్నారా అంటూ ఫైర్
- గత పదేళ్లలో ఏం జరిగిందో మాకు తెలియదా అంటూ వ్యాఖ్యలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ శాంతిభద్రతల పరిస్థితులపై


# కోవిడ్ సంక్షోభంలోనూ సంక్షేమం ఆగలేదు- మీ పరిస్థితేంటీ

## అప్పుడే చేతులు దులుపుకొన్నారు: జగన్

- మన రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పిపంపడం ఏ తరహా పరిపాలనకు నిదర్శనం చంద్రబాబూ
- నాణ్యమైన విద్య, వైద్యాన్ని ప్రజలకు ఒక హక్కుగా అదించడం అనేది ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత
- తమ పిల్లలకు మంచి విద్యను అందించడానికి, మంచి వైద్యం అందుకోవడానికి ఏ కుటుంబం కూడా ఆస్తులు అమ్ముకునే పరిస్థితి రాకూడదు
- ప్రజారోగ్యాన్ని బలోపేతం చేసే బృహత్తర యజ్ఞానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా తన చేతులతో తానే భంగం కలి గించడం అత్యంత హేయం
- ఈ బాధ్యతల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగా తప్పించుకుంటుందని ప్రశ్నించారు.

అమరావతి: ఏపీలో ప్రభుత్వ వైద్య కళాశాలల వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికా రంలో ఉన్న తెలుగుదేశం-జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం కొన్ని వివాదాస్పద నిర్ణయాలను తీసుకోవడం దీనికి కారణమైంది. దీనిపై అది కార టీడీపీ కూటమి- వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వాగ్యు ద్ధం సాగు తోంది. వైద్య ఆరోగ్య శాఖ మం త్రి వై సత్యకుమార్ చేసిన విమర్శలను

**2023-24 సంవత్సరంలో అయిదు కాలేజీల్లో తరగతులు ప్రారంభం కావడం నిజం కాదంటారా? దీనిద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా రాష్ట్రానికి రాలేదంటారా? చాలామంది పేద పిల్లలు సీట్లు సాధించి డాక్టర్ చదువులు చదవడం లేదా? అంటూ ప్రశ్నల వర్షాన్ని కురిపించారు జగన్. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వెళ్తే ఈ ఏడాదిలోనే మరో అయిదు కాలేజీలు- మదనపల్లి, పులివెందుల, ఆదోని, మార్కాపురం, పాడేరుల్లో మరో 750 సీట్లు అందుబాటులోకి వచ్చేవని జగన్ అన్నారు.**



## ప్రపంచంలోనే మన ఖైరతాబాద్ వినాయకుడు ఫేమస్ : హరీశ్‌రావు



2లో

- ఖైరతాబాద్ గణేషుడిని దర్శించుకున్న సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు
- 70 ఏండ్ల నుంచి ఇంత భారీ స్థాయిలో గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు
- ఖైరతాబాద్ గణేశ్ నిర్వాహకుల కృషి గొప్పదని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను

హైదరాబాద్ : భారతీయ సంస్కృతి చాలా గొప్పది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలని

## చనిపోయిన అధికారికి డ్యూటీ వేసిన ఒడిశా సర్కారు



- ప్రధాని పర్యటన సందర్భంగా జనాలను నియంత్రించే విధులు కేటాయింపు
- ట్విట్టర్ లో వైరల్ గా మారిన అధికారిక లేఖ
- విషయం తెలియడంతో హడావుడిగా దిద్దుబాటు

ఢిల్లీ : ఒడిశాలో ఆయనో ఉన్నతాధికారి... అనారోగ్యంతో గతేడాది కన్నుమూశారు. తాజాగా ఆయనకు ప్రభుత్వం ఓ పని అప్పగించింది. ప్రధాని పర్యటన సందర్భంగా జనాలను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన అధికారుల బృందంలో ఆయన పేరును చేర్చింది.

## ఒకేసారి ఆరు వందేభారత్

# రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ

ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ ఒకేసారి 6 వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. మోదీ నేడు ఝార?ండ్ లోని టాటా నగర్ జంక్షన్ రైల్వే స్టేషన్ టాటానగర్-పాట్నా వందేభారత్ రైలును ప్రారంభించారు. అదే సమయంలో మరో ఐదు రైళ్లను కూడా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మిగతా ఐదు రైళ్లు... భాగల్ పూర్-దుమ్కా-హౌరా... బ్రహ్మపూర్-టాటానగర్... గయ-హౌరా... దేవగఢ్-వారణాసి... రూర్కేలా-హౌరా మార్గాల్లో నడుస్తాయి. తన పర్యటన సందర్భంగా మోదీ టాటా నగర్ రైల్వే స్టేషన్ వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.660 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. మోదీ టాటా నగర్ లో భారీ రోడ్ షోలో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ, భారీ వర్షం కారణంగా ఆ రోడ్ షో రద్దయింది.

## కూలిన మూడంతస్తుల భవనం... 10 మంది సజీవ సమాధి

ఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మూడంతస్తుల భవనం కూలి ఆరుగురు చిన్నారులు సహా పదిమంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. స్థానిక జకీర్ కాలనీలో ఉన్న ఈ భవనం 50 ఏళ్ల నాటిది. శిథిల పరిస్థితుల్లో ఉన్న భవనం గత సాయంత్రం ఒక్కసారిగా కుప్పకూలింది. భవనం కింద ఓ డైరీ ఫామ్ నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఒక కుటుంబం మొత్తం సమాధి అయిపోయింది. కొన్ని పశువులు మృత్యువాత పడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాలు, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఒక పక్క వర్షం పడుతుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. స్థానిక వలంటీర్లు కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. అర్ధరాత్రి 2 గంటల వరకు శిథిలాలు తొలగించగా, ఈ ఉదయం మళ్లీ ప్రారంభమయ్యాయి. కూలిన భవనం ఇరుకు ప్రదేశంలో ఉండడంతో బుల్డోజర్లు అక్కడి వెళ్లలేకపోతున్నాయని పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఐదుగురిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించామని, వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతులను ఒకే కుటుంబానికి చెందిన నఫీసా (63), ఫర్హానా (20), అలీసా (18), సాజిద్ (40), సానియా (15), సాఖిబ్ (11), సిమ్రన్ (15 నెలలు), ఆలియా (6), రిజా (7), రిమ్సా (5 నెలలు) గా గుర్తించారు. భవనం కూలిన ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రెండ్రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

# : అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన

ఢిల్లీ : మరో రెండ్రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు సీఎంగా ఉండనని అన్నారు. అందుకే ప్రజాతీర్పు కోరతామని స్పష్టం చేశారు. నేను నిర్దోషినని నమ్మితే భారీగా ఓట్లు వేయండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. తనను జైలుకు పంపి, ఆప్ లో చీలికలు తీసుకురావాలని ప్రయత్నించారని, తద్వారా ఢిల్లీ పీఠం చేజిక్కించుకోవాలని భావించారని వివరించారు. ఎన్ని కుట్రలు పన్నినా ఆప్ ను విచ్ఛిన్నం చేయలేకపోయారని తెలిపారు. జైలు నుంచి కూడా ప్రభుత్వాన్ని నడపవచ్చని సుప్రీంకోర్టు ఉత్తర్వులు నిరూపించాయని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించాలనే ఇన్నాళ్లూ రాజీనామా చేయలేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మహారాష్ట్రతో పాటు ఢిల్లీకి కూడా ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయి దాదాపు ఆరు నెలల పాటు జైలులో ఉన్న ఆయన తాజాగా బెయిలుపై బయటకు వచ్చారు. ఈ ఉదయం ఆయన తొలిసారి పార్టీ కొత్త హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ వ్యాఖ్యల పట్ల పార్టీలో అంతర్గతంగా చర్చ బయలుదేరడంతో ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా కేజ్రీవాలే ఉండాలని పార్టీలో ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. అయితే, కేజ్రీవాల్ వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏమిటంటే... నవంబరులో ఎన్నికలకు వెళ్లి సత్తా నిరూపించుకోవాలని ఆయన భావిస్తున్నారని భరద్వాజ్ వివరించారు. ప్రజలు కేజ్రీవాల్ నిజాయతీపరుడు అని గుర్తిస్తే ఆప్ ఎన్నికల్లో గెలుస్తుందని, కేజ్రీవాల్ మరోసారి సీఎం అవుతారని స్పష్టం చేశారు. అంతకుముందు కేజ్రీవాల్ కార్యకర్తల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ప్రజల్లోకి వెళ్లి ఓటు వేయమని అడుగుతాను. నేను నిజాయతీపరుడిని అనుకుంటే ప్రజల నాకు ఓటేస్తారు. అప్పుడు నేను సీఎం సీటులో కూర్చుంటా. లేదంటే లేదు" అని కార్యకర్తలతో జరిగిన సమావేశంలో కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మరో రెండ్రోజుల్లో సీఎం పదవికి తాను రాజీనామా చేస్తానని, తర్వాత పార్టీ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తుందని, ఆ తర్వాత సీఎం పేరును నిర్ణయిస్తుందని కేజ్రీవాల్ వివరించారు.

## రైతుల ఖాతాల్లోకి ప్రభుత్వం రూ 10 వేలు జమ..!!

మొదటి పేజీ తరువాయి

రైతాంగానికి ఆర్థిక సాయం పైన ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసింది. రానున్న రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరదలతో రూ 10 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు చెప్పుకొచ్చారు. నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

రైతులకు సాయం : :- భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు రెండు రోజుల్లో తక్షణ సాయంగా రూ.10 వేలు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. త్వరలోనే సీఎం రేవంత్.. కేంద్ర ప్రభుత్వ నేతలను కలవనున్నారని, వారికి ఇక్కడ వరద నష్టాన్ని వివరించి ఆర్థిక సాయం కోరతారని తెలిపారు. . ప్రతి పోలీస్ బెటాలియన్ నుంచి వంద మందికి విపత్తు నిర్వహణలో ప్రత్యేక శిక్షణ ఇచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. వరద విపత్తులకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు వేస్తున్నామని పొంగులేటి వివరించారు.

బాధితులకు అండగా :- రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకుంటోంది. తక్షణ సాయంగా ఒక్కో ఇంటికి రూ.16,500 అందిస్తోంది. నేరుగా ఈ డబ్బులను అకౌంట్లలోనే జమ చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం. ఖమ్మం జిల్లాలో వరద ప్రభావం ఎక్కువగా ఉంది. ఇప్పటికే వరద బాధితుల అకౌంట్లలో అధికారులు డబ్బులు జమ చేస్తున్నారు. సాయం ఇంకా అందని వారికి ఆందోళన అవసరం లేదని ప్రతీ ఒక్కరికి పరిహారం అందుతుందని హామీ ఇస్తున్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వరద నష్టం పైన నివేదికలు అందించింది.

సర్టిఫికెట్ల కోసం :- ఇటు వరదల కారణంగా చాలా ఇళ్లలోకి నీరు చేరి భూ, ఆస్తి పత్రాలు, ఆధార్?, రేషన్? కార్డులతో పాటు విలువైన అనేక పత్రాలు తడిసిపోవడం, కొట్టుకుపోవడం జరిగాయి. దీంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చింది. ఈ పత్రాల కోసం స్థానిక పోలీస్? స్టేషన్?లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిన చోట దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అలా ఆ దరఖాస్తును పరిశీలించి డూప్లికేట్? పత్రాలను అందిస్తామని, తడిసిన ధాన్యాన్ని పౌర సరఫరాల సంస్థ ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం భరోసా కల్పించింది.

## నామినేటెడ్ పోస్టులు ఖరారు

# - వీరికి కీలక పదవులు..!!

మొదటి పేజీ తరువాయి



ఇప్పటికే ఈ పదవులను ప్రకటించాల్సి ఉన్నా....మరో సారి వడపోత కోసం వాయిదా వేసారు. దసరాకు ముందే పదవులను ప్రకటించే లా చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే ఎవరికి ఏ పదవి ఇవ్వాలనేది ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

రంగం సిద్ధం

నామినేటెడ్ పదవుల భర్తీకి రంగం సిద్ధమవుతోంది. కూటమి శ్రేణులు ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న సమయం ఆసన్నమైంది. మూడు పార్టీల మధ్య పదవుల పంపకంపై కుదిరిన ఒప్పందం ప్రకారం టీడీపీకి 60 శాతం, జనసేనకు 30 శాతం, మిగిలిన పది శాతం పదవులు బీజేపీకి దక్కుతాయని నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్రంలో మిగిలిన నామినేటెడ్ పోస్టులు, ఆలయాలు, ట్రస్టు బోర్డు పాలకవర్గాలపై కూటమి సర్కార్ దృష్టి పెట్టింది. అందరికీ న్యాయం జరిగేలా ఫార్ములాను సిద్ధం చేశారు.

ఎవరికి ఏ పదవి

కూటమికి 164 మంది ఎమ్మెల్యేలు ఉండగా, నియోజకవర్గాన్ని ఓ యూనిట్‌గా తీసుకున్నారు. మూడు పార్టీలకు పదవుల పంపకాల పైన ఒక ఫార్ములాను ఆమోదించారు. టీడీపీలో సీట్లు దక్కని నేతలకు రాష్ట్ర స్థాయి పదవులు ఖాయమైనట్లు సమాచారం. దేవినేని ఉమకు ఆర్టీసీ ఛైర్మన్, ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఏపీఐఐసీ ఛైర్మన్, పట్టాభికి పౌర సరఫరాల కార్పొరేషన్, మాజీ మంత్రి పీతల సుజాతకు ఎస్సీ కమిషన్, మరో మాజీ మంత్రి కిలారి శ్రవణ్ కు ఎస్టీ కమిషన్ పోస్టులు ఖరారైనట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

వచ్చే వారం ప్రకటన

జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ కు తెనాలి సీటు ఖరారు క్రమంలో అవకాశం కోల్పోయిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు అమరావతికి సంబంధించి కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 90 వరకు కార్పొరేషన్లు ఉండగా వాటి ఛైర్మన్లు, అందులో మెంబర్లు కలిసి వందల్లోనే పోస్టులు ఉన్నాయి. ఇవన్నీ ఒకేసారి కాకుండా.. విడతల వారిగా భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దాదాపు 30శాతం పదవులు తొలి విడతలోనే భర్తీ చేయనున్నారు. మీడియా సంస్థల అధినేతకు టీటీడీ ఛైర్మన్ పదవి ఖాయంగా కనిపిస్తోంది.

# కోవిడ్ సంక్షోభంలోనూ సంక్షేమం ఆగలేదు- మీ పరిస్థితేంటీ

మొదటి పేజీ తరువాయి



మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధురాలు ఆర్ కే రోజా తిప్పి కొట్టారు. ఘాటుగా విమర్శలు గుప్పించారు. దీనిపై తాజాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించారు. రాష్ట్రానికి ఎంబీబీఎస్ సీట్లు వస్తోంటే సంతోషించాల్సింది పోయి, అవసరం లేదంటూ చంద్రబాబు ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం చాలా దారుణం అంటూ విమర్శించారు. ప్రజారోగ్యాన్ని బలోపేతం చేసే బృహత్తర యజ్ఞానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా తన చేతులతో తానే భంగం కలి గించడం అత్యంత హేయమని, దుర్మార్గమని జగన్ మండిపడ్డారు. పక్క రాష్ట్రాలు కొత్త మెడికల్ కాలేజీలు, ఎంబీబీఎస్ సీట్ల కోసం ప్రదక్షిణాలు చేస్తోన్న పరిస్థితుల్లో మన రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పిపంపడం ఏ తరహా పరిపాలనకు నిదర్శనం చంద్రబాబూ అంటూ ప్రశ్నించారు. నాణ్యమైన విద్య, వైద్యాన్ని ప్రజలకు ఒక హక్కుగా అదించడం అనేది ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతగా అని జగన్ గుర్తు చేశారు. తమ పిల్లలకు మంచి విద్యను అందించడానికి, మంచి వైద్యం అందుకోవడానికి ఏ కుటుంబం కూడా ఆస్తులు అమ్ముకునే పరిస్థితి రాకూడదని చెప్పారు. ఈ బాధ్యతల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగా తప్పించుకుంటుందని ప్రశ్నించారు. అలా తప్పించుకుంటే దాన్ని ప్రభుత్వం అని అంటారా? అంటూ నిలదీశారు. విద్య, వైద్యం కోసం ఎవరూ కూడా ఆస్తులను అమ్ముకునే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతోనే తాము ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజీ ఉండాలనే లక్ష్యంతో పని చేశామని, 8,480 కోట్ల రూపాయలతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలను ప్రారంభించామని అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఏ రకంగా నష్టం వస్తుందని జగన్ ప్రశ్నించారు. 2023-24 సంవత్సరంలో అయిదు కాలేజీల్లో తరగతులు ప్రారంభం కావడం నిజం కాదంటారా? దీనిద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా రాష్ట్రానికి రాలేదంటారా? చాలామంది పేద పిల్లలు సీట్లు సాధించి డాక్టర్ చదువులు చదవడం లేదా? అంటూ ప్రశ్నల వర్షాన్ని కురిపించారు జగన్. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వెళ్తే ఈ ఏడాదిలోనే మరో అయిదు కాలేజీలు- మదనపల్లి, పులివెందుల, ఆదోని, మార్కాపురం, పాడేరుల్లో మరో 750 సీట్లు అందుబాటులోకి వచ్చేవని జగన్ అన్నారు. విద్యార్థులు డాక్టర్లయ్యే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. ఇప్పుడు పాడేరు కాలేజీని 50 సీట్లకే పరిమితం చేయడం, పులివెందుల కాలేజీకి మెడికల్ కౌన్సిల్ 50 సీట్లు మంజూరు చేస్తే, వద్దంటూ లేఖ రాయడం, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంచేసే స్కామ్‌లకు ఆలోచన చేయడం ఏంటని నిలదీశారు. కోవిడ్ సంక్షోభం సమయంలోనూ తాము మెడికల్ కాలేజీల నిర్మాణాల కోసం 2,403 కోట్ల రూపాయలను ఖర్చుచేశామని, అయిదు కాలేజీల్లో తరగతులను మొదలుపెట్టి, మరో అయిదింటిని ఈ ఏడాది నుంచే బోధనకు సిద్ధం చేశామని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం కూడా క్రమంగా ఖర్చు చేసుకుంటూ వెళ్తే మిగిలిన కాలేజీలు కూడా అందుబాటులోకి వస్తాయన్నది వాస్తవం కాదా? అని అన్నారు. అలా కాకుండా భారం అనే కారణాన్ని చూపుతూ చేతులు దులిపేసుకుని ప్రజారోగ్య సంస్థలను అమ్మేస్తారా? ప్రైవేటు మీద అంత మోజు ఎందుకు?, ప్రభుత్వ సంస్థలంటే అంత అసహ్యం ఎందుకు? అంటూ జగన్ ప్రశ్నించారు. కొత్త మెడికల్ కాలేజీల నిర్వహణలో ఇబ్బందులు రాకూడదని, అదే సమయంలో పేద విద్యార్థులకు నష్టం రాకూడదన్న విధానంలో తాము సీట్లను భర్తీ చేస్తే ఎన్నికల్లో ఓట్ల కోసం నానా రాద్ధాంతం చేశారని జగన్ విమర్శించారు. అధికారంలోకి వస్తే మొత్తం సీట్లన్నీ ఫ్రీ అన్నారని చంద్రబాబు- పవన్ కల్యాణ్‌కు గుర్తు చేశారు. ఇప్పుడు సీట్ల సంగతి దేవుడెరుగు.. ఇప్పుడు ఏకంగా కాలేజీలనే అమ్మేస్తోన్నారని, ఇది ఏరు దాటాక తెప్పతగలేయడం కాదంటారా? మోసం చేయడమే మీ నైజమని మరోసారి బయటపడిందంటూ ధ్వజమెత్తారు. లోక్‌సభ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ప్రభుత్వ మెడికల్ కాలేజీ అందుబాటులో ఉంటే అది ఆ నియోజకవర్గంలో ఉన్న ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక కేంద్రాలు, విలేజ్ క్లినిక్స్‌కు మార్గదర్శిగా ఉంటుందని, సూపర్ స్పెషాలిటీ సేవలు కూడా పేదలకు ఉచితంగా ఆ జిల్లా స్థాయిలోనే లభిస్తాయని జగన్ అన్నారు. అలాంటి కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే ముందుగా నష్టపోయేది పేద విద్యార్థులే కాదు, అక్కడి ప్రజలకు కూడా అని చెప్పారు. వారికి నాణ్యమైన వైద్యం అందదు సరికదా, వైద్యం కోసం వసూలు చేసే ఫీజులు ఆకాశాన్ని అంటుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న విధానం అందరినీ దెబ్బతీస్తుందని, అటు ప్రజలు, ఇటు విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కరోనా సమయంలో ప్రజలను ఆదుకున్నది ప్రభుత్వ వైద్యం, ప్రభుత్వాసుపత్రులేనని చెప్పారు. వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని మెడికల్ కౌన్సిల్‌కు రాసిన లేఖను వెనక్కి తీసుకోవడంతో పాటు, ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని జగన్ డిమాండ్ చేశారు.

# రేవంత్.. వైఎస్సార్ పాలనను కాపీ కొట్టు.. చంద్రబాబుని కాదు..

మొదటి పేజీ తరువాయి

వైఎస్సార్ హయాంలో ఆయన అమలు చేసిన పథకాలు గడపడగడపకూ చేరడంతోనే ఆయనపై అందరికి అంత అభిమానం అని రాజకీయ ప్రముఖులు అంటుంటారు. వైఎస్సార్ నిత్యం పేదల కోసం ఆలోచించే వ్యక్తి అని అందరూ చెబుతుంటారు. అధికారంలో ఉన్నన్ని రోజులు ఆయన పేదల పథకాల కోసం ఆలోచించారని.. పేదలకు నీడ అయ్యారని రాజకీయాలకతీతంగా కొని యాడు తుంటారు. ఆయన హయాంలో తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయిం బర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, తాగు, సాగునీటి కోసం ప్రాజెక్టులకు జలయజ్ఞం వంటి పథకాలు ఇప్పటికీ ప్రజల మనస్సులో నుంచి తొలగిపోలేదు. ప్రభుత్వాలు మారినా.. ఆ పథకాలు ఇంకా కొనసాగుతున్నాయంటే వైఎస్సార్ మార్క్ అర్థం చేసుకోవచ్చు. వైఎస్సార్ తన పథకాలతో కేవలం ప్రజలకు దగ్గరకావడమే కాదు.. అటు కాంగ్రెస్ పార్టీలోనూ తనకున్న ఇమేజీని ఎవరూ అందుకోలేకపోయారు. ఒంటి చేత్తో రెండు సార్లు ఉమ్మడి రాష్ట్రంలో ఆయన పార్టీని అధికారంలో తీసుకొచ్చారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అటు రాజకీయాల్లోనూ ఆయనకు ప్రతిపక్ష నేతలు కూడా అభిమానులుగా ఉన్నారు. పార్టీలకతీతంగా ఆయన వద్దకు వచ్చి కలుస్తుండేవారు. కట్ చేస్తే.. ఆయన మరణం తరువాత పరిస్థితులు ఎలా అయ్యాయో అందరికీ తెలిసిందే. ఆ వెంటనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. దాంతో రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంది. పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. పదేళ్ల పాటు అటు ఏపీలోనూ, ఇటు తెలంగాణలోనూ పార్టీ కష్టాలనే చవిచూడాల్సి వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక దశాబ్ద కాలం తరువాత రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ కొలువుదీరింది. పదేళ్లకు మళ్లీ అధికారం దొరికింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. అయితే.. రేవంత్ రెడ్డికి పాలనాపరంగా అంతగా అనుభవం లేకపోవడంతో పలువురు నిపుణులు, కాంగ్రెస్‌వాదులు పలు సూచనలు ఇస్తున్నారట. అందుకు.. వైఎస్సార్ పాలనను ఆయనకు ఉదాహరణగా వివరిస్తున్నారంట. రేవంత్ రెడ్డిని సక్సెస్ ఫుల్ ముఖ్యమంత్రిని చేసేందుకు వారు తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నారట. ఇందుకు.. వైఎస్సార్ హయాంలో నడిచిన పాలనా విధానం.. ఆయన తీసుకున్న నిర్ణయాలు.. ఆయన ఉండే విధానాన్ని రేవంత్ రెడ్డికి చెబుతున్నారట. వైఎస్సార్ ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే ఆయనకు ఉన్న ధైర్యం అంతాఇంతా కాదని, దేనిని కూడా లెక్క చేయకుండా ఆయన ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటుండే వారని రేవంత్‌కు బోధిస్తున్నారని తెలుస్తోంది. ఏదైనా చేయాలనిపిస్తే దానిని వెంటనే అమల్లోకి తెచ్చేవారని నిపుణులు చెబుతున్నారట. ఇదేక్రమంలో వైఎస్సార్, చంద్రబాబు పాలనను పోల్చిచెబుతున్నారని టాక్ నడుస్తోంది. వైఎస్సార్ ఎవరికీ అదరకుండా బెదరకుండా నిర్ణయాలు తీసుకునే వారని, చంద్రబాబు మాత్రం నానబెట్టి కొసరికొసరి నిర్ణయాలు తీసుకుంటారని వివరిస్తున్నారట. అందుకే.. చంద్రబాబు ఏనాడూ సొంతంగా గెలిచిన దాఖలాలు లేవని.. ఎన్నికలు వచ్చాయంటే పొత్తు కోసం వెంపర్లాడుతారని వారు రేవంత్ రెడ్డితో అన్నారని సమాచారం. వైఎస్సార్ హయాంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం అయినా సింగిల్‌గానే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని వివరించారని తెలుస్తోంది. వైఎస్సార్ అందరి సలహాలు సూచనలు తీసుకుంటూనే.. ఏ పార్టీ వ్యక్తిని అయినా చేరదీసేవారని చెప్పారట. అలాగే.. ఏ పార్టీ నుంచి సలహాలు, విజ్ఞప్తులు వచ్చినా వాటిపై ఆలోచించి నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు సిద్ధపడేవారని రేవంత్‌కు బోధిస్తున్నారని సమాచారం. అయితే.. చంద్రబాబు విషయానికి వచ్చేసరికి వారికి ఏదో ఒకటి చెప్పి తప్పించుకునే వైఖరి ఆయనది అని హితబోధ చేశారని టాక్ నడుస్తోంది. %ూశ్రీంశీ =ఖుం% - నవంబరులో 3 విపక్ష రాష్ట్రాల్లో ఎన్నికల మహా సమరం..బీజేపీకి పరీక్షే ముఖ్యమంత్రిగా ఊహించని విధంగా వచ్చిన అవకాశం అని.. పాలనపరంగా, రాజకీయాల పరంగా వైఎస్సార్ మాదిరి ఉండి సొంత ఇమేజీని పెంచుకోవాలని కాంగ్రెస్‌వాదులు ఆయనకు సూచిస్తున్నట్లు సమాచారం. తగిన నిర్ణయాలు తీసుకొని ప్రజలకు చేరువ అవుతూనే.. అటు పార్టీ పరంగానూ బలాన్ని చాటాలని కోరారని టాక్. పాలనలో కానీ,.. పార్టీ పరంగా కానీ చంద్రబాబును కాకుండా వైఎస్సార్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారట. వైఎస్సార్ ఆలోచనలను, ఆయన సాహసాలను, ఆయన నిర్ణయాలను కాపీ కొట్టు కానీ చంద్రబాబును అనుసరిస్తే మొదటికే మోసం వస్తుందని తమ స్టైల్‌లో హెచ్చరించినట్లుగానూ తెలుస్తోంది.

## పరిపాలన మీకు మాత్రమే తెలుసని

## అనుకోవద్దు: కేటీఆర్ పై పొన్నం ప్రభాకర్ విమర్శలు

మొదటి పేజీ తరువాయి

ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో శాంతిభద్రతలు ఉండకూడదని కేటీఆర్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఏం జరిగిందో మాకు తెలియదా? తెలంగాణలో శాంతిభద్రతలపై ఏంచేయాలో మాకు తెలుసు... పరిపాలనా సామర్థ్యం మీకు మాత్రమే ఉందని అనుకోవద్దు... మీకంటే మెరుగ్గా పాలించే సత్తా మాకుంది అని స్పష్టం చేశారు. హైదరాబాదులో గణేశ్ మహా నిమజ్జనానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, సంతృప్తికర వాతావరణంలో నిమజ్జనం చేయడానికి తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. నిమజ్జనం రోజున సచివాలయం కూడా పూర్తి స్థాయిలో పనిచేస్తుందని తెలిపారు. గతంలో నిమజ్జనం రోజున సచివాలయం మూతపడేదని, నిమజ్జనం వేళ బీఆర్ఎస్ వాళ్ల గురించి మాట్లాడడం కూడా అనవసరం అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఏదైనా ఉంటే... గణేశ్ నిమజ్జనం తర్వాత చూసుకుందామని విపక్షాలకు తేల్చి చెప్పారు. 18వ తేదీ వరకు రాజకీయ వ్యాఖ్యలకు దూరంగా ఉందామని పిలుపునిచ్చారు. గణేశ్ నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని, అప్పటివరకు సంయమనంతో ఉందామని అన్నారు. నేడు (సెప్టెంబరు 16) కరీంనగర్ లో గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో, మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు పరిశీలించారు. ఈ సందర్భంగానే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

## అధికారంలోకి వచ్చాక గంటలోపల


## బీహార్ లో మద్యపాన నిషేధం ఎత్తివేస్తాం..

మొదటి పేజీ తరువాయి

నిషేధం ఎత్తివేస్తామని జన సురాజ్ పార్టీ అధ్యక్షుడు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ హామీ ఇచ్చారు. అక్టోబర్ 2న జన సురాజ్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని, ఆ అవసరం కూడా లేదని ఆయన చెప్పారు. బీహార్ లో ప్రస్తుతం అధికారంలో ఉన్న జేడీయూతో పాటు ఆర్జేడీ కూడా రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆరోపించారు. ఆర్జేడీ లీడర్ తేజస్వీ యాదవ్ యాత్ర చేపట్టడంపై ప్రశాంత్ కిశోర్ వ్యంగ్యంగా స్పందించారు. కనీసం ఇలాగైనా ఆయన ఇల్లు వదిలి ప్రజల్లోకి రావడం సంతోషకరమని అన్నారు. తొమ్మిదో తరగతి కూడా పూర్తిచేయని వ్యక్తి రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడుతున్నాడని సెటైర్ వేశారు. తేజస్వీ యాదవ్ కు జీడీపీకి, జీడీపీ గ్రోత్ కు తేడా తెలియదని అన్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో చేరినందుకు నితీశ్ కుమార్ ముకుళిత హస్తాలతో క్షమాపణలు చెప్పారంటూ తేజస్వీ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ప్రశాంత్ కిశోర్ స్పందించారు. 'ఎవరు ఎవరికి ముకుళిత హస్తాలతో క్షమాపణలు కోరారో తెలియదు కానీ నితీశ్, తేజస్వీ.. ఇద్దరూ బీహార్ కు నష్టం చేశారు' అని చెప్పారు. బీహార్ కు సీఎం కావాలని ఆశిస్తున్న తేజస్వీ యాదవ్ కు ఉన్న అర్హత ఏంటని ప్రశాంత్ కిశోర్ నిలదీశారు. మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు కావడం తప్పితే తేజస్వీకి నాయకత్వం వహించేందుకు ఎలాంటి అర్హత లేదని కొట్టిపారేశారు.

## చనిపోయిన అధికారికి డ్యూటీ వేసిన ఒడిశా సర్కారు

మొదటి పేజీ తరువాయి



ఈమేరకు ఒడిశా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల కాపీ ప్రస్తుతం ట్విట్టర్ లో వైరల్ గా మారింది. దీనిపై ఒడిశా ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు. పాపం చనిపోయినా కూడా సదరు అధికారిని ఈ డబుల్ ఇంజిన్ సర్కారు వదలడంలేదని బిజూ జనతాదళ్ సోషల్ మీడియా హెడ్ స్వయం ప్రకాశ్ మోహాపాత్ర వ్యంగ్యంగా ట్వీట్ చేశారు.

అసలేం జరిగిందంటే...

ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ ఒడిశాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో క్రౌడ్ మేనేజింగ్ కోసం ఒడిశా సర్కారు ఉన్నతాధికారులతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. 50 మంది అధికారులకు ఒడిశా కంప్యూటర్ అప్లికేషన్ సెంటర్ (ఓసీఏసీ) లో డ్యూటీ వేసింది. ఇందులో ప్రబోధ కుమార్ రౌత్ అనే ఓఏఎస్ అధికారి పేరు ఉండడం విమర్శలకు దారి తీసింది. సదరు ప్రబోధ కుమార్ రౌత్ గతేడాది అనారోగ్యంతో చనిపోవడమే దీనికి కారణం. ఓ చనిపోయిన అధికారికి డ్యూటీ వేయడమేంటని ప్రతిపక్ష బిజూ జనతాదళ్ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ డబుల్ ఇంజిన్ గవర్నమెంట్ లో అధికారులు చనిపోయినా కూడా డ్యూటీ చేయాల్సిందే అంటూ వ్యంగ్యంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సోషల్ మీడియాలో రచ్చ జరుగుతుండడంతో మేలుకున్న ఒడిశా సర్కారు వెంటనే తప్పుదిద్దుకుంది. ప్రబోధ కుమార్ స్థానంలో సుబ్రత్ కుమార్ జెనా అనే అధికారి పేరును చేర్చుతూ తాజాగా మరో ఆర్డర్ కాపీ విడుదల చేసింది.

## ప్రపంచంలోనే మన ఖైరతాబాద్ వినాయకుడు ఫేమస్ : హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

ఆయన తెలిపారు. ఖైరతాబాద్ గణేషుడిని దర్శించుకున్న సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ప్రపంచంలోనే మన ఖైరతాబాద్ వినాయకుడు ఫేమస్. ఒకప్పుడు వినాయక చవితి అంటే ముంబై గుర్తుకు వచ్చేది.. కానీ ఇప్పుడు దేశమంతా ఒకటే మాట అంటున్నది.. ఖైరతాబాద్ గణేశ్ మహారాజ్‌కి జై అంటున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద వినాయకుడి విగ్రహాన్ని తయారు చేసే ఘనత మన ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు దక్కింది. మనం ఇంట్లోనే చిన్న పూజ చేయాలంటేనే ఎన్నో ఇబ్బందులు పడుతాం. కానీ 70 ఏండ్ల నుంచి ఇంత భారీ స్థాయిలో గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారంటే ఖైరతాబాద్ గణేశ్ నిర్వాహకుల కృషి గొప్పదని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. భారతీయ సంస్కృతి చాలా గొప్పది. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వం ఉన్న సంస్కృతి మనది. మనకు ఏదైనా సమస్య వస్తే అందరం ఒక్కటై కదులుతాం.. అదే భారతీయ సంస్కృతి అని హరీశ్‌రావు తెలిపారు. దసరా అయినా, దీపావళి అయినా, బతుకమ్మైనా, బోనాలైనా, శ్రీరామనవమి అయినా, వినాయక చవితి అయినా అందరం కలిసి గొప్పగా జరుపుకునే సంస్కృతి భారతీయులకు ఉంది. ఈ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మనందరం వినాయక చవితి అనగానే ఒక జోష్ ప్రోగ్రామ్ అనుకుంటాం. కానీ ఎమోషన్ కూడా ఈ పండుగలో ఉంది. ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో బాలగంగాధర్ తిలక్ దేశ ప్రజలందరినీ ఒకేతాటిపైకి తీసుకొచ్చేందుకు వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలు స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపించాయి. ఆ సంస్కృతిని మనందరం కొనసాగిస్తున్నాం. రాబోయే రోజుల్లో కూడా ఈ సంస్కృతిని కొనసాగిద్దామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఇవాళ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అకాల వర్షాలు, వరదలు రావడంతో ప్రజలు బాధ పడుతున్నారు. ఈ విఘ్నేశ్వరుడు రాష్ట్ర ప్రజలకు విఘ్నాలు తొలగించి, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతున్నాను. కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్ల పాటు గణేశ్ ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించుకున్నాం. అదే పద్ధతిలో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలి. ఈ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా ఇసుకేస్తే రాలనంత జనం ఉన్నారు. మిమ్మల్ని చూస్తుంటే సంతోషంగా ఉందని హరీశ్‌రావు తన ప్రసంగాన్ని ముగించారు.

## హైడ్రా.. ఇక, అంకుశమే:

# ఆరు వారాల్లో చట్టం!

మొదటి పేజీ తరువాయి



హరించే అవకాశం కని పిస్తోంది. ఎందుకంటే.. దీనిని చట్ట బద్ధం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని సర్కారు ప్రయత్ని స్తోంది. ఈ నెలలో జరగనున్న కేబినెట్ సమావేశంలో హైడ్రాకు సంబంధించిన ముసాయిదా చట్టానికి ఆమోదం తెలపనున్నారు. అనం తరం.. జరిగే అసెంబ్లీ సమావేశాల్లో దీనిని చట్టం చేయనున్నారు. దీంతో మరింత బలంగా హైడ్రా పనిచేయనుంది. ఇప్పటి వరకు చూసుకుంటే.. హైడ్రా దూకుడు పెంచడంతో అనేక మంది చేసిన ఆక్రమణలు కుప్పకూలిపోయా యి. దీంతో పలువురు హైకోర్టుకు ఎక్కిన విషయం తెలిసిందే. అప్పట్లోనే హైడ్రా చట్టబద్ధతపై ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి. అయితే.. అప్పట్లోనే సర్కారు వివరణ ఇస్తూ.. జూలై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. అయితే.. చట్టబద్ధతపై మాత్రం ఇంకా ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. అయితే.. సర్కారు మాత్రం హైడ్రాను చట్టబద్ధమైనదేనని చెబుతోంది. ఎగ్జిక్యూటివ్ తీర్మానం ద్వారా హైడ్రాను ఏర్పాటు చేశారు. సో.. దీనికి పవర్స్ ఉన్నాయన్నది అధికారుల వాదన. అయినా.. కూడా చట్టబద్ధత కల్పించేందుకు సర్కారు ముందుకు సాగుతోంది. దీనికి సంబంధించిన ముసాయిదా చట్టాన్ని ఈ నెలలోనే మంత్రివర్గం ఆమోదించనుంది. అనంతరం.. అసెంబ్లీలోనూ ప్రవేశ పెట్టి ఆమోద ముద్ర వేయించనుంది. దీంతో వాల్టా, మున్సిపల్, జీహెచ్ఎంసీ, నీటిపారుదల చట్టాల్లోని విశేషాధికారాలు హైడ్రాకు దఖలు పడనున్నాయి. ఇక, గత శనివారం, ఆదివారం హైడ్రా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. నగర శివారు ప్రాంతాల్లోని అనేక ఆక్రమణలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అయితే.. ఈ సారి మాత్రం అవేవీ లేకుండానే.. శనివారం గడిచి పోయింది. మరి ఆదివారం ఏమైనా.. సంచలనాలు ఉంటాయేమో చూడాలి. ఇదిలావుంటే.. వారాంతాల్లోనే కూల్చివేతలు చేపడుతుండడం పట్ల హైడ్రాపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే.

# వనపర్తి పాత బస్టాండుకు పూర్వ వైభవం!!

## త్వరలో నూతన బస్టాండుకు శ్రీకారం!!

## వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ వెల్లడి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని అలనాటి పాత బస్టాండ్ పూర్వం సంతరించుకుంటుందని వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు, మంగళవారం గౌతమ్ న్యూస్ ప్రతినిధి డిపో మేనేజర్ తో మాట్లాడుతూ పాలు ఆసక్తికరమైన విషయాలను తెలుసుకున్నారు, ఇందులో ప్రధానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే ముందు 1930 సంవత్సరంలో రాష్ట్రంలో వనపర్తి ఆర్టిసి డిపో అప్పట్లో నిజాం కాలంలో ప్రారంభించడం జరిగిందని ఆ సందర్భంగా వనపర్తి కొత్త బస్టాండ్ కంటే ముందు పాత బస్టాండ్ ఉన్న సంగతి తమకు తెలియకపోయినా చరిత్రను బట్టి పరిశీలిస్తే పాత బస్టాండ్ రాజ చౌరస్తా ఇంద్ర పార్క్ సమీపంలో ఉన్నట్లు అక్కడ ఇప్పటికి కూడా పాత బస్టాండ్ ఆనవాళ్లు అప్పటి కంట్రోలర్ రూము దృశ్యాన్ని చూస్తూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు, అప్పట్లో తనకు



తెలియకపోయినా స్వాతంత్రానికి ముందు వనపర్తి లో పాత బస్టాండ్ ఉన్న సంగతి డిపో మేనేజర్ గుర్తించారు, డిపో మేనేజర్ కు పలు విషయాలు తెలియకపోయినప్పటికీ గౌతమ్ న్యూస్ ప్రతినిధి గత డిపోకు వనపర్తి పాత బస్టాండుకు ఉన్న తేడాను పరిశీలిస్తూ అప్పటి ఫోటోలు పాత బస్టాండ్, కంట్రోల్ రూమ్, తోపాటు 1930లో ఏర్పాటుచేసిన వనపర్తి డిపో చరిత్రను గౌతమ్ న్యూస్ పత్రిక ఇటీవల కాలంలో సంచలమైన కథనాన్ని ప్రచురించిన విషయాన్ని డిపో మేనేజర్ అభినందించారు, ఇందులో బాగానే వనపర్తి పాత బస్టాండ్ చరిత్ర కూడా తిరగడానికి గౌతమ్ న్యూస్ దినపత్రిక పాత బస్టాండ్ లో ఉన్న ఆనాటి ఫోటోలను ఇప్పటికి చెక్కుచెదకుండా ఉన్న విషయాన్ని పాఠకులకు, ప్రయాణికులకు, రాజకీయ నాయకులకు, గుర్తు చేయడానికి మరో కొత్తనాన్ని మరో రూపంలో ప్రచురించడానికి ముందుకు వస్తున్నందుకు వనపర్తి జిల్లా ప్రజలు వనపర్తి పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు, ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ అతి తొందరలోనే వనపర్తి పాత బస్టాండ్ ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు, ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా ఆర్టిసి యాజమాన్యం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు, పాత బస్టాండ్ అందుబాటులోకి వస్తే వనపర్తిలో ప్రయాణికుల సౌకర్యం రద్దు తగ్గడమే గాక అనేక సమస్యలు తగ్గుముఖం పడుతున్నాయని, ముఖ్యంగా కొత్తకోట, ఆత్మకూర్, మహబూబ్నగర్, హైదరాబాద్, తో పాటు అనేక ప్రాంతాలకు రవాణా సౌకర్యం సులభంగా ఉంటుందని డిఎం తెలిపారు, ఒకనాటి పాత బస్టాండ్ మళ్లీ తిరిగి ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు సొంతది చేస్తున్నారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు,

# శ్రీ సిద్ది బాలిక యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం!!



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శ్రీ సిద్ధి బాలక యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహమును నిమజ్జనానికి తరలించారు. కోదండరామస్వామి దేవాలయం నుండి ప్రధాన వీధుల మీదుగా శోభయాత్రను తరలించారు.



అంతకుముందు గణపతి నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మరియు స్థానిక శివంపేట గ్రామ మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, స్థానిక గ్రామ మాజీ వార్డు సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్ది బాలక యూత్ సభ్యులు రాజిపేట ఓంకార్, రాజిపేట రేవంత్, రాజిపేట ప్రశాంత్, గొట్టిముక్ల హరి కృష్ణ, కములయ్య గారి నాగరాజు, ఉప్పల శశాంక్, రాజిపేట ఆదిత్య, దేవన బోయిన గౌతమ్, రాజిపేట రాఘవేంద్ర, రుస్తుంపేట గౌతమ్, రాజిపేట శివతేజ, రాజి పేట సాత్విక్, దేవన బోయిన ఆదిత్య, ఉప్పల శ్రావణి, రుస్తుంపేట గాయత్రి, రుస్తుంపేట స్వాతి, దేవన బోయిన తేజస్విని, గొల్లరిత్విక, దేవన బోయిన హరిప్రియ, రుస్తుంపేట అవంతిక , రుస్తుంపేట అనన్య, రాజిపేటధాత్రి, రాజిపేట మైత్రి, తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం.!!

### అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు కంలయ్య గారి శ్రీకాంత్ ముదిరాజ్.

### ప్రారంభికులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బామహేష్ గుప్తా.



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందర శ్రీ మహాదేవ్ యూత్ ఆధ్వర్యంలో, మహాదేవ యూత్ సభ్యులు కములయ్య గారి శ్రీకాంత్ ముదిరాజ్ అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక శివంపేట మండల సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్, అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహాదేవ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు తాజా మాజీ గ్రామ వార్డు సభ్యులు, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాత బస్టాండ్ నిర్మాణానికి 9 కోట్లు మంజూరు

## వనపర్తి డిఎం వెల్లడి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి పాత బస్టాండ్ నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్య తీసుకుంటున్నామని వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు, మంగళవారం ఆయన గౌతమ్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ వనపర్తి పాత బస్టాండ్ నిర్మాణానికి 9 కోట్ల నలభై లక్షల రూపాయలు మంజూరు అయినట్లు ఈ పనులు తొందరలోనే ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు, వనపర్తికి నిజాం కాలంలోని ఒక చరిత్ర ఉందని అందులో భాగంగా స్వాతంత్రానికి ముందే వనపర్తి కొత్త బస్టాండ్ కంటే ముందు పాత బస్టాండ్ ఆ రోజుల్లో ప్రయాణికులకు సేవలు అందించినట్లు అక్కడ ఇప్పటి కూడా అలనాటి జ్ఞాపకాలు ఉన్నాయని ఇందుకోసం ఆర్టీసీ యాజమాన్యం 9 కోట్ల నలభై లక్షల రూపాయలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు, ఇవి పనులు తొందరలోనే పూర్తిచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తామని డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు,

# వనపర్తి పాత బస్టాండ్ వెంటనే పునర్ధించాలి!?

## వనపర్తి ప్రయాణికుడు మారం గిరి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్యం కంటే ముందు ప్రయాణికులకు అందుబాటులో ఉన్న పాత బస్టాండ్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని వనపర్తి పట్టణానికి చెందిన మారం గిరి డిమాండ్ చేశారు, మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త బస్టాండ్ నిర్మాణం జరిగినప్పటికీ అప్పట్లో ఉన్న చరిత్ర గుర్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు, వనపర్తి లో ఆ రోజుల్లో ఎక్కడ గత్యంతరం లేక ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నారని 1930 సంవత్సరంలో వనపర్తి డిపో ప్రారంభం కంటే ముందు పాత బస్టాండ్ నిర్మాణం జరిగిందని అందులో అప్పట్లో ఎలాంటి వసతులు లేకపోయినా ప్రయాణికులు కాలానుగుణంగా నడుచుకొని ప్రయత్నిస్తున్న రోజులు ఉన్నాయని తక్షణమే నూతన టెక్నాలజీతోన అధునాతన నిర్మాణం చేపట్టి వనపర్తి పాత బస్టాండ్ ను అందుబాటులోకి తేవాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు, ఇప్పటికీ పాత బస్టాండ్ లో పాత జ్ఞాపకాలు కనిపిస్తున్నాయని కొంతమంది ఆర్టీసీ సమస్త ఆస్తులను కబ్జా చేసుకుంటున్నారని మారం గిరి ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పాత బస్టాండ్లను నిర్మాణంలోకి తీసుకురావాలని లేని పక్షంలో ప్రయాణికులు ప్రజలు తీవ్ర స్థాయిలో ప్రభుత్వం పైన ఒత్తిడి చేయక తప్పదని ఆయన చెప్పారు,

# ఘనంగా గణపతులు నిమజ్జ నం

## మున్సిపల్ కమిషనర్ టి మోహన్



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): సోమవారం రోజు న వట్టి వాగులో అట్ట హాసంగా నిమగ్న కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కమిషనర్ మాట్లాడుతూ ఉదయం నుండి సాయంత్రం వరకు 110 గణపతులు నిమజ్జ నం చేయడం జరిగిందని తెలిపినారు ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు ఎంపీడీవో రామకృష్ణ డి ఈ నాగేశ్వరరావు జూనియర్ అసిస్టెంట్ అక్షయ్ ముజీబ్ పాల్గొన్నారు



# మెట్ పల్లిలో వెల్లివిరిసిన మత సామరస్యం

## వినాయక నిమజ్జనోత్సవంలో మంచినీరు పంపిణీ చేసిన ముస్లీం యూత్ సభ్యుల - అభినందనలు అందుకుంటున్న ముస్లీం యూత్ సభ్యులు



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం లొ తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడు శనివారం గంగమ్మ ఒడిలోకి వెళ్ళిపోయాడు. అయితే మెట్ పల్లి పట్టణంలో సోమవారం జరిగిన వినాయక నిమజ్జనోత్సవంలో పట్టణానికి చెందిన కొంతమంది ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా గణనాథుల విగ్రహాలను ఊరేగించగా శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు కొంతమంది ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసుకొని మంచి నీటిని పంపిణీ చేసి ఆకట్టుకున్నారు. మెట్ పల్లి పట్టణానికి చెందిన ముస్లింపుర యూత్, మార్వెల్ యూత్ సభ్యులు భక్తులకు ఉచితంగా మంచి నీటిని పంపిణీ చేశారు. గత ఇరవై రెండు సంవత్సరాలుగా కొంతమంది ముస్లిం సోదరులు గణేష్ నిమజ్జనం సందర్భంగా హిందూ సోదరులకు చల్లటి మంచినీళ్లను ఉచితంగా సోదర భావంతో పంపిణీ చేసి గంగా జమున తహసీబ్ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే పదాలతో మరోసారి కులాలు, మతాలు వేరైనా తామంతా భారతీయులమని నిరూపించారు. పట్టణంలో మత సామరస్యాన్ని మరింత ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు చేపట్టిన యూత్ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ , మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ, టి మోహన్, ఎస్సై చిరంజీవి తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు యూత్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదానికి నిదర్శనం ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో అన్ని వర్గాల ప్రజలు హాయిగా జీవనం సాగిస్తున్నారని, కులాలు, మతాలకు అతీతంగా వ్యవహరిస్తున్నారన్నారు. అయితే మతసామరస్యాన్ని మరింతగా పెంపొందించేందుకు మా యూత్ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. పట్టణంలో హిందూ ముస్లిం భాయి భాయి అన్న నినాదం మరింత వర్ధిల్లే విధంగా పని చేస్తామని, ఎన్ని కులాలు, మతాలు ఉన్నప్పటికీ మనుషులంతా ఒక్కటే అన్న నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. కులాలు మతాలకు అతీతంగా సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావించాలని, ఈ సేవ కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించేందుకు మరింత పని చేస్తామని తెలిపారు. యూత్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నాయి. వాటిని అలాగే కొనసాగించి స్ఫూర్తిని నింపాలి. ఈ కార్యక్రమంలో ముస్లింపుర యూత్, మార్వెల్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కనకయ్య కు వినతిపత్రం అందజేసిన రేషన్ డీలర్లు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్ డీలర్ల లకు ఐదు వేల గౌరవవేతనం అమలు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘము అధ్యక్షులు ఊకె శేఖర్ రావు ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య కి మానిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్ డీలర్లలకు ఐదు వేల గౌరవవేతనం అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే, పౌరాసఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో టేకులపల్లి మండల అధ్యక్షులు అంగోత్ సంతులాల్, జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా రామ, జిల్లా ప్రచార కార్యదర్శి వి. వెంకటేష్, డీలర్స్ జి.కళ్యాణ్, ఎస్. దుర్గ రావు, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవ

## జెండ ఆవిష్కరణ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి గోలియాతండ గ్రామ పంచాయతి పరిధిలో శ్రీ కోదండ రామాలయం ఏరియా లొ సోమ వారం నాడు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మావూనూరి రమేష్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కనకయ్య చే జండా ఆవిష్కరణ జరిగింది, అనంతరంనాయి బ్రాహ్మణ సంఘనాయకులుఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కోరం సురేందర్, ఇస్లావత్ రెడ్యానాయక్, బోడ మంగీలాల్ నాయక్, గుడిపూడి కృష్ణర్జున్ రావు, వెంకన్న, వీరు నాయక్, నాయి బ్రాహ్మణ సంఘం కార్యదర్శి ఉమేష్, రాజా, దామోదర్, రామ్ మోహన్, రాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రముఖ సంఘ సేవకులు

## తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట్ మండలం కొంతాన్ పల్లి గ్రామంలో తంబలి నర్సింలు కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించడం జరిగింది గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే తన సొంత నిధులనుండి 5000 రూపాయలను స్థానిక బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ కుమార్, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆకుల సంధ్యారాణి శివకుమార్, మాజీ సర్పంచ్ జంగం దేవలింగం, మాజీ వార్డు సభ్యులు గుండు శంకర్, ఉప్పరి వెంకటేష్, బాలేష్, నందు, శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటేష్, ఎల్లయ్య, నర్సింలు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన

## శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట్ మండల్ కొంతన్ పల్లి గ్రామానికి చెందిన తంబల్లి నర్సింలు కోది రోజులనుండి అనారోగ్యం తో బాధ పడుతూ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది ఇ విషయం గ్రామస్థులద్వారా తెలుసుకున్న ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీ వెంకట్ రామ్ రెడ్డి 7,500 రూపాయలు ఇచ్చి మరియు దశ దిన కర్మ రోజున 50, కిలోల బియ్యం ఇస్తానని వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆకుల నరేష్, చాకలి శ్రీనివాస్, గంపలి శ్రీనివాస్, ఉపరీ వెంకటేష్, మధు, దుర్గా రెడ్డి, భూమలింగం (మురళి ), నాగరాజ్, శ్రవణ్ కుమార్, శ్రీధర్, సంతోష్, నరేష్, బాలేష్, ప్రశాంత్, మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## వరద బాధితులకు బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఖమ్మం మున్నేరు వరద బాధితులకు టేకులపల్లి సులానగర్ ఏసీ ఏ చర్చి సంఘ సభ్యులు ఖమ్మం మున్నేరు వరద బాధితులకు, బియ్యము మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పాస్టర్ బుంగ సుదర్శనం మాట్లాడుతూ, వరద వల్ల అనేకమంది రోడ్లు పడ్డారని ఇంట్లో ఉన్న బియ్యము వస్త్రాలు సర్వం కోల్పోయి కూడు, గుడ్డ, నివాసం, కోల్పోయారని అన్నారు,అందరి కాకుండా కొంతమంది కైనా సహాయం చేసే ధన్యత దేవుడు ఇచ్చాడని వరద బాధితుల కొరకు ప్రార్థిస్తూ నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు తురక నాగేశ్వరరావు, బుంగ రూతు, కొట్టే జాన్ మనీ, బల్లెం ప్రభాకర్, అరుణ, గుంటి విజయ్, దాస్, అనిల్ కుమార్ , చారి, మల్లయ్య, గుంటి రాజేశ్వరి, కాలే సుందరయ్య, మీసాల వసంత తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి లో మతిస్థిమితం లేని ఆచూకీ గుర్తుపట్టండి!!

### తండ్రి ఆచూకీ కోసం కొడుకుల గాలింపు



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి పట్టణానికి చెందిన ఉండే కోటి వెంకన్న వయసు 75 ఈనెల 8 తారీకు రోజు తన ఇంటి నుంచి కొడుకులకు కోడండ్లకు తెలవకుండా మతిస్థిమితం లేకుండా వెళ్లిపోయిన విషయం పైన వనపర్తి పోలీస్ స్టేషన్లో పెంటన్న కొడుకు ఉందే కోటి రామస్వామి, ఉంటే కృష్ణ, ముందే కోటి కర్ణ పోలీసులకు తెలియజేశారు, ఈ విషయంలో వనపర్తి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు, తమ తండ్రి ఆచూకీ తొందరగా తెలుసుకొని న్యాయం చేయాలని వనపర్తి పోలీసులను విజ్ఞప్తి చేశారు, మా తండ్రి ఎక్కడ ఉన్నా పోలీసులు జిల్లాలోని ఇతర జిల్లాలోని పోలీస్ స్టేషన్లో సమాచారం అందించి మా తండ్రిని మాకు అప్పచెప్పాలని ఉందే కోటి రామస్వామి డిమాండ్ చేశారు, ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి రాత్రి 7:30 నుండి కనబడుటలేదు. పేరు ఉందేకోటి పెంటన్న వయసు 75 సంవత్సరాలు అడ్రస్సు నడింగేరి 2 వార్డు వనపర్తి డిస్టిక్ తెలిసినవారు ఈ నెంబర్ కి ఫోన్ చేసి చెప్పగలరు 9603646115

## నేడు తెలంగాణ విమోచన జెండా ఆవిష్కరణ

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): నేడు తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవమును పురస్కరించుకొని ఉదయం 9:30 ని:: మండల ప్రజా పరిషత్, టేకులపల్లి కార్యాలయము నందు పతాకావిష్కరణ కార్యక్రమము జరుగుతుందని ఎంపీడీవో రవీందర్ రావు తెలియజేశారు, ప్రజా ప్రతినిధులు అధికారులు తప్పక పాల్గొని తెలంగాణ విమోచన దినాన్ని జయప్రదం చేయగలరని వారు తెలియజేశారు.

## ఘనంగా వినాయక నిమజ్జో నోత్సవం!!





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలం కేంద్రంలోని కుంటల్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు భాగంగా వినాయక విగ్రహం నిమజ్జనానికి విధుల మీదుగా శోభయాత్ర లో కోలాటాలు డాన్సులు తో ఊరేగింపు చేయడం జరిగింది నిమజ్జనం నిమిత్తం భద్రాచలం వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిల్లలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు



## గణేష్ నిమజ్జనం ను మరియు సీసీ కెమెరాలు పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం లో జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్ వట్టివాగులో గణేష్ నిమజ్జనం ను మరియు సీసీ కెమెరాలు పరిశీలించారుఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు సీఐ నిరంజన్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో రామకృష్ణ డి ఈ నాగేశ్వరరావు ముజీబ్ పాల్గొన్నారు



## చెన్నారావుపేట ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన "గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక"





చెన్నారావుపేట మండలం(గౌతమ్ న్యూస్): గురిజాల:: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చెన్నారావుపేట మండల ఎస్ఐ జి. రాజేష్ రెడ్డిని సోమవారం "గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక" ఆధ్వర్యంలో ఉద్యోగులంతా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్ఐని శాలువతో సన్మానం చేసి, స్వామి వివేకానందుని ప్రతిమను అందజేశారు. గురిజాల లోలెవల్ వంతెనను ఉద్యోగుల సహకారంతో మరమ్మతు చేయడం వలనే ఇటీవల కురిసిన భారీ వర్షానికి వంతెన తట్టుకుందని అయన ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఉద్యోగుల ఐక్యవేదికకు ప్రోత్సాహం, సహకారం అందించాలని వారు ఎస్ఐ రాజేష్ రెడ్డిని కోరారు. మండల ప్రజల శాంతి, భద్రతలకు కృషి చేసి వన్నె తేవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక వ్యవస్థాపకులు, అధ్యక్షులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్, కోశాధికారి డ్యాగల వెంకట్రాంనర్సయ్య, సహాయ కార్యదర్శి జమాండ్ల రాజేందర్, డైరెక్టర్లు నామాల అశోక్ కుమార్, బండారి శ్రీనివాస్ (న్యాయవాది), ముఖ్య సలహాదారులు గొడిశాల భాస్కర్, మర్ద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం, ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల్ కేంద్రంలో వరల్డ్ బార్బర్స్ డే సందర్భంగా బయ్యారం నాయి బ్రాహ్మణా సేవ సంఘం అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ సంఘం అధ్యక్షుడు దేశాయ్ రాము గావించి అనంతరం మాట్లాడుతూ... సాంప్రదాయకంగా మంగలి వృత్తిలో ఉండేవారిలో అనేక మంది చారిత్రికంగా బ్రాహ్మణుల పేరు అయిన "శర్మ" ను కూడా స్వీకరించారు. , ఈ కులాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల జాబితా లో గ్రూపు-ఎ లో 16 వ నంబరు గల కులంగా "నాయీబ్రాహ్మణ (మంగలి,మంగళ,భజంత్రీ)" గా చేర్చింది. ఇదివరకు నాయీబ్రాహ్మణ కులం అనగా "మంగలి" అని ఉండేది. కానీ భారత దేశ రాజపత్రం (సంఖ్య.33044/99) ప్రకారం నాయీబ్రాహ్మణ అనే కులంలో మంగలి,మంగళ, భజంత్రీ కులాల వారు చేరుతారు. ఈ కులం వారికి వారి కులవృత్తి ఆధారంగా వెనుకబడిన తరగతుల జాబితా లోని 'ఎ" వర్గంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేర్చింది. నాయీబ్రాహ్మణ కులంలోని వారు క్షురక, వైద్య, సంగీత వృత్తులలో స్థిరపడ్డారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య అభ్యసించి ఇతర వృత్తులలో కూడా రాణిస్తున్నారు. పూర్వ కాలంలో ఈ కులస్థులు గ్రామాలలో వైద్యం కూడా చేసేవారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాదబ్రాహ్మణులుగా కూడా పిలువబడతారు. పురాతన కాలంలో వీరు ధన్వంతరి బ్రాహ్మణులుగా కూడా పిలువబడ్డారు. వీరు సాంప్రదాయకంగా ప్రపంచంలో మొదటి ఆయుర్వేద వైద్యులుగా ఉండేవారు. వారు దేవాలయాలలోని సంగీతకారులుగా, గాయకులుగా కూడా కొనసాగేవారు.నాయి బ్రాహ్మణ వారిలో డోలు విద్వాంసులు, నాదస్వరం విద్వాంసులు పూర్వం నుండి ప్రసిద్ధి. వీరు శ్రీ వైష్ణవులు. ప్రఖ్యాతి చెందిన వైద్యులు "చరక , సుశ్రుతుడు" వీరి కులస్తులే. అలాగే "కంబర్ - తమిళ్ రామయణం రచెయిత(తమిళ నాదస్వరం విద్వాంసుల కులానికి(ఒచన్) చెందిన వారు కాంబర్)". ప్రస్తుతరోజుల్లో వీరు నాయిబ్రాహ్మణులుగా పిలవబడుతున్నారు. క్రీ.పూ. 1500 క్రితం క్షవర సంప్రదాయం లేదు రోగుల ప్రాణాలు కాపాడటానికి వైద్యులే క్షవర సంప్రదాయం మొదలు పెట్టే రు అంతకముందు ఈ సాంప్రదాయం ప్రపంచంలో ఎక్కడా లేదు.ఈ ఆయుర్వేద శాస్త్రానికి శుశృతుడు (క్రీ.పూ. 6,శతాబ్దాం) గుండెకాయ అయితే చరకుడు వెన్నెముక వంటివాడు. భారతీయ ఆయుర్వేదానికి అనితరసాధ్యమైన పరిపూర్ణత సాధించి పెట్టిన చరకుడు క్రీ.పూ. 8 వ శతాబ్దానికి చెందినవాడు. మన పురాణాలలో "చరకులు" అంటే సంచరిస్తూ వైద్యం చేసేవారుగా చెప్పబడింది. చరకుడు తన శిష్య వైద్యులతో గ్రామాలు తిరుగుతూ అక్కడి ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందించేవాడని అధ్యయనాలు చెబుతున్నాయి. చరకుడు తన శిష్యులతో సంచరిస్తూ, అంటే పల్లెపల్లె తిరుగుతూ సంపన్నులకు, అతి సామాన్యులకు సమ ప్రాధాన్యం యిస్తూ వైద్య సహాయం అందించాడు. చరకుని వల్ల ఆయుర్వేదం భారతదేశంలో బహుళ వ్యాప్తి పొందింది. ఆయుర్వేద వైద్యం భారత దేశం లోని గ్రామ గ్రామాన విస్తరించి, ప్రతి ఊళ్ళోను ఒక ఆయుర్వేద వైద్యుడు ఉండేలా చేయడంలో చరకుడు - ఆయన శిష్యులు అవిరళ కృషి చేశారని చరిత్ర సాక్ష్యాలు నిరూపిస్తున్నాయి.వైద్యం అవసరం కోసం క్షవరం అవసరమైనది.ఆ తరువాత కాలములో కొంతమంది "చరకులు" కాస్తా "క్షురకులు"గా మార్పు చెందేరు.ప్రస్తుతరోజుల్లో ధన్వంతరి వంశీకులు మూడు రకాల వృత్తులు నిర్వహిస్తున్నారు.

### ఆయుర్వేద వైద్యులు -సంగీత విద్వాంసులు -క్షౌర వైద్యులు

నాయీబ్రాహ్మణులును పూర్వంలో ధన్వంతరిలు, ధన్వంతరి బ్రాహ్మణులు, చరకులు, వైద్యుచరకులులు, రాజా వైద్యులు, పండిత రాజులు, మంత్రులు, సంగీత విధ్వంసులు అనే వారు. వైద్యులు అనగా : ప్రతి ఊరిలో, ప్రతి నగరములో నాయీబ్రాహ్మణులు వైద్యం చేస్తు ప్రతి ఊరి ఊరికి తిరుగుతు ఉండే వాళ్ళు వారిని "చరకులు" అనేవారు, చరకులు అనగా ప్రతి ఊరికి తిరుగుతు వైద్యము చేసేవల్లు అని అర్దము, ఈ చరకులు అనే పదము "ఆచర్య చరకుడు" నుండి వచ్చినంది. చరకుడు ఆయన శిస్యులు కలసి ప్రతి ఊరికి తిరిగుతు వైద్యం చేసేవాళ్ళు ఈ విదముగ ఆ పేరు వచ్చింది, ఆ తరువత కాలములో ఆయుర్వేద వైద్యము కోసము క్షవరం అవసరము అయినది ఎందుకనగ ఒక మనిసికి సర్జరి చేయలంటే కచ్చితముగ రోగి శరీరము మీద ఉన్న వెంట్రుకలు తిసివేయలసినదే ఈ విదముగ క్షవర సాంప్రదయము అలవాటు అయినది. రాజా వైద్యులు, పండిత రాజులు అనగా :ప్రతి రాజ్యములో రాజులకి ఆస్థాన వైద్యులుగ ఉండే వాళ్ళు వాళ్ళని పండిత రాజులు,వైద్య రాజులు,రాజా వైద్యులు అనేవాళ్ళు. మంత్రులు : మంత్రులు అనగా రాజులకి సలహాలు, సూచనలు ఇస్తు ఉండే వాళ్ళు, నాయీబ్రాహ్మణులనే మంత్రులుగా పెట్టుకోవటానికి కారణము,వీళ్ళు అందరికి వైద్యము చేస్తు, క్షవరము చేస్తు ఉంటు ప్రతి మనిషి యొక్క ఆలోచనలను తెలుసుకుంటారు కనుక రాజులు నాయీబ్రాహ్మణులని మంత్రులుగా నియమించుకునేవాళ్ళు. విద్వాంసులు అనగా : సంగీతము అనేది ఆయుర్వేదములో ఒక భాగాము రోగి మనసు వైద్యము చేసెటప్పుడు ప్రశాంతముగ ఉండటనికి వైద్యులే సంగీతమును వాయించేవాల్లు.ఆ తరువతా రాజూల దగ్గర ఆస్తాన విద్వాంసులుగా ఉంటూ రాజుల మన్ననలు పొందే వాళ్ళు. 2000 తర్వాత కాలంలో నేషనల్ నాయీ మహాసభ అధ్వర్యంలో వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్న ఈ కులాన్ని "షెడ్యూల్ కులం" గా మార్పుచేసేందుకు ఉద్యమిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆలేటి గణేష్ ప్రధాన కార్యదర్శి ఆదిమూల ఇంద్రయ్య కోశాధికారి దాసరి సతీష్ ప్రచార కార్యదర్శి దాసరి యాకయ్య సభ్యులు వీరభద్రం సైదులు కృష్ణ శ్రీను నరేష్ వినయ్ సతీష్ శీను వినయ్ నాగేశ్వరరావు ప్రసాద్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు

మహబుబాబాద్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జన చైతన్య బస్సు యాత్ర సోమవారం మానుకోటకు చేరింది. స్థానిక జిల్లా కోర్టు వద్ద అమరవీరుల స్తూపం ఎదుట తెలంగాణ ఉద్యమకారుల






ఫోరం పార్లమెంట్ కన్వీనర్ ధర్మసోతూ నారాయణ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఉద్యమకారులు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యారని ఉద్యమకారుల హక్కుల కోసం అడిగితే బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసిందన్నారు. ఉద్యమకారులు సంఘటితమై తెలంగాణ ఇచ్చిన సోని అమ్మ మాటకై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో తెచ్చేందుకు ఉద్యమకారులు ముఖ్య భూమిక పోషించారు.. ప్రస్తుతం రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రైతులకు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం హర్షిని ఏమన్నారు.. 1.తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలంతో పాటు తెలంగాణ సమరయోధులుగా గుర్తింపు కార్డు ఇవ్వాలని అదేవిధంగా 25 వేల రూపాయలు ఫించన్ అమలు చేయాలని అన్నారు . 2.ప్రతి ఉద్యమకారుడి కుటుంబానికి ఉద్యమకారుల బందు ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని కోరినారు 3. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగా





ఉద్యమకారుల డిమాండ్ ప్రభుత్వానికి తెలియజేసేందుకు ఈనెల27న హైదరాబాద్ హరిహర కళాక్షేత్రంలో జరిగే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేలానికి రాష్ట్ర నలుమూల నుంచి పెద్ద ఎత్తున ఉద్యమకారులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బొర్రోజు లింగన్న, కార్యదర్శి భూక్యా రాము నాయక్, ఎండి అహ్మద్ ఖాన్, భూక్యా రమేష్, గుగులోతు రాములు నాయక్, గుంజె హనుమంతు, గంగుల శ్రీను ,రామకృష్ణ, నరసయ్య, జగదీష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రవక్త జయంతి సందర్భంగా వినాయక నిమజ్జనంలో మిఠాయి పంపిణీ

మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): ప్రపంచానికి శాంతి సందేశాన్ని బోధించిన మహమ్మద్ ప్రవక్త గారి జన్మదిన



కార్యక్రమాన్ని పురస్కరించుకొని 27వవార్డు కౌన్సిలర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్



ఫరీద్ ఆధ్వర్యంలోమతసామరస్యానికి శాంతికి చిహ్నంగా, వినాయక నిమజ్జన కార్యక్రమంలో మిఠాయి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ... మహమ్మద్ ప్రవక్త గారి జన్మదిన సందర్భంగా శాంతికాముకుడు,





హింస ప్రవృత్తిని వదలాలని, మానవులతో పాటు సకల



జీవులను ప్రేమించాలని, అన్నం పెట్టాలని, పేదరికంలో ఉన్న వారికి తోచినంత సహాయం చేయాలని కేవలం మాటలే కాకుండా, బోధనలే కాకుండా, వాటన్నిటిని ఆచరించి ప్రపంచానికి సన్మార్గాన్ని, జీవన గమనాన్ని ప్రబోధించిన ప్రవక్త గారి జన్మదిన సందర్భంగా, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ,ఆయన ప్రబోధించిన మార్గంలో గమనం కొనసాగిస్తూ అందరూ సుఖశాంతులతో, వారి వారి జీవితాన్ని గడపాలని కోరుకున్నారు. అలాగే ప్రవక్త బోదనాలకు అనుగుణంగా మహమ్మద్ ఫరీద్ గారు మతసామరస్యాన్ని, శాంతి ప్రేమను చాటలనే ఉద్దేశంతో వినాయక నిమజ్జనం సందర్భంగా మిఠాయి పంపిణీ కార్యక్రమం చేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవక్త గారి బోధనలకు వారు చేసిన సేవకు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ గౌస్, రఫిక్,జమీర్ కలిం, గయాజ్,ఫయాజ్ మోహిసిన్, సమీర్,సయిద్, పాల్గొన్నారు.

# గణనాథుని ఎత్తిన దొంతి అనన్య రెడ్డి

## ఎమ్మెల్యే దొంతి నివాసంలో గణపయ్యకు ఘనంగా వీడ్కోలు



వరంగల్ (గౌతమ్ న్యూస్): వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దొంతి కుటుంబ సభ్యులు తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడు ఆదివారం గంగమ్మ ఒడికి చేరాడు. వినాయక నిమజ్జనం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన గణపతికి ఆదివారం ఎమ్మెల్యే దంపతులు దొంతి మాధవరెడ్డి శాలిని రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఏటా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి నర్సంపేట ప్రజలందరూ పసిడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని నిత్యం వినాయకునికి పూజలు అందించినట్లు తెలిపారు. పూజల అనంతరం ఎమ్మెల్యే గారి కుమార్తె అనన్య రెడ్డి తానే వినాయకుని స్వయంగా మోసుకెళ్లి భక్తిని చాటుకుంది. వినాయక నిమజ్జనం రోజున ఎమ్మెల్యే నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఉపాధ్యాయుడు వెంకటేష్ కు సన్మానం

## సులభ పద్ధతిలో బోధన , సిపిఆర్ పై అవగాహన



సత్తుపల్లి(గౌతమ్ న్యూస్): ప్రాథమిక తరగతుల విద్యార్థులకు మెరుగైన బోధనా పద్ధతులు సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేష్ ను విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం,ఉపాధ్యాయులు సోమవారం సన్మానించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటేష్ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కనీస అబ్యసనా సామర్థ్యాల సాధనలో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్ ,మరియు తొలిమెట్టు పై శిక్షణ పొందారు. హఠాత్తుగా హార్ట్ ఎటాక్ సంభవించినప్పుడు ప్రాణ రక్షణకు చేయవలసిన సిపిఆర్ గురించి అమెరికన్ రెడ్ క్రాస్ ట్రైనింగ్ సర్వీసెస్ ,నేషనల్ సీ.పీ.ఆర్ ఫౌండేషన్ లో శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా చదువులో వెనకబడిన విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించడం, ఆంగ్లంలో కనీస అభ్యసన సామర్థ్యాల సాధన,భాషాభివృద్ధి , వ్యాకరణం బోధించడంలో అవలంబించాల్సిన సులభ మార్గాలు, గణితంలో వివిధ ప్రక్రియల్లో సామర్థ్యాల సాధనా విధానాలు గురించి మాస్టర్ ట్రైనర్ వెంకటేష్ వివరించారు. అనంతరం గుండెపోటుకు సంబంధించి చేసే ప్రథమ చికిత్స సీపీఆర్ గురించి వివరించారు.శిక్షణ అనంతరం వెంకటేష్ ను పాఠశాల యాజమాన్యం సన్మానించింది.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు,డైరెక్టర్ నరుకుళ్ళసత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం

హన్మకొండ(గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం హనుమకొండ జిల్లా లో " దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినరోజు సందర్భంగా



పరకాల గవర్నమెంట్ హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సూర రాజేందర్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్ , సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరం లో 30 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన రక్తదాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో సూర రాజేందర్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్ , సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , అనిల్ , ఆరిఫ్ , నాగరాజు , నదీమ్ , ఆజాం , ఇమ్రాన్ , సిద్దు , కలీం , ఇర్ఫాన్ షరీఫ్ , సంతోష్ , రేణికుంట్ల అనిల్ , మహమ్మద్ అఫ్రోజ్ , మహమ్మద్ ఫెరోజ్ , సద్దాం , విశాల్ , జూపాక సిద్దు , మహమ్మద్ లూకమన్ , శివ సాయి , రబ్బాని ఖాన్ , రియాజ్ , నవనీత్ , సుల్తాన్ పాషా , అఖిల్ , ఫయాజ్ గౌస్ ఆనంద్ ఖాజా మొయినుద్దీన్ , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ , బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# భారత్‌కు బాసటగా బ్రెజిల్!.. సరికొత్త ప్లాన్ ఇదే..



భారతదేశం ఇతర దేశాల నుంచి పెట్రోల్, డీజిల్ దిగుమతులను తగ్గించాలని.. ప్రత్యామ్నాయ వనరులను దేశంలోనే అభివృద్ధి చేసుకోవాలని కేంద్ర మంత్రి 'నితిన్ గడ్కరీ' చెబుతూనే ఉన్నారు. ఇందులో భాగంగానే మనదేశంలో ఇథనాల్ ఉత్పత్తి పెంచడానికి సరైన టెక్నాలజీని సిద్ధం చేస్తున్నారు. దీనికి బ్రెజిల్ కూడా సహకరించనుంది. ఇటీవల బ్రెజిల్‌లోని కుయాబాలో జరిగిన జీ20 వ్యవసాయ మంత్రివర్గ సమావేశంలో ఇథనాల్ ఉత్పత్తికి సంబంధించిన సాంకేతికతను భారతదేశంలో పెంచడానికి బ్రెజిల్ కూడా సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్.. బ్రెజిల్ వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కార్లోస్ ఫవారో ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సమావేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇథనాల్ ఉత్పత్తికి సంబంధించిన విషయాల మీద చర్చలు జరిగాయి. దీనికి సంబంధించిన ఒప్పందం నవంబర్‌లో జరిగే జీ20 నాయకుల సమావేశానికి ముందే ఖరారు అవుతుందని పెకొన్నారు. జూన్ 2024లో జరిగిన ఇంటర్నేషనల్ షుగర్ ఆర్గనైజేషన్ 63వ కౌన్సిల్ సమావేశంలో.. చెరకు సాగు, చక్కెర, ఇథనాల్ ఉత్పత్తుల మెరుగైన వినియోగంలో మరింత స్థిరమైన పద్ధతులను అవలంబించడానికి భారతదేశం సభ్య దేశాల నుంచి సహకారాన్ని కోరింది. ప్రస్తుతం ఇథనాల్ ఉత్పత్తిలో యూఎస్ఏ, బ్రెజిల్ మొదటి, రెండో స్థానాల్లో ఉండగా.. భారత్ మూడో స్థానంలో ఉంది. బిజినెస్ లోన్ కావాలా?.. ముందుగా ఇవి తెలుసుకోండి వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం.. భారతదేశంలో ఇథనాల్ మిశ్రమం శాతం 2019-20లో 5 శాతం నుంచి 2022-23లో 12 శాతానికి పెరిగింది. ఈ సమయంలో ఇథనాల్ ఉత్పత్తి 173 కోట్ల లీటర్ల నుంచి 500 కోట్ల లీటర్ల పెరిగింది. కాగా ఇప్పుడు బ్రెజిల్ సహకారంతో ఇది మరింత ఎక్కువవుతుంది భావిస్తున్నారు

# చంద్రబాబు సర్కార్ పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది



**అమరావతి,:** చంద్రబాబు సర్కార్ పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చురకలు అంటించారు ఏపీ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. ఏపీలో ప్రభుత్వం వచ్చి వంద రోజులు దాటిపోయిందని ప్రజలకు ప్రభుత్వంపై ఫీల్ గుడ్ రాలేదన్నారు. ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుందని.. ఇప్పటి వరకు బడ్జెట్ ప్రవేశపెట్టలేదని ఆగ్రహించారు. ప్రతిదానికీ గత ప్రభుత్వం పై నెపం నెడుతున్నారని ప్రజలు సూపర్ సిక్స్ ఎక్కడ అనే ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు, వృద్ధులకు చెప్పిన పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని నెగెటివ్ ఫీలింగ్ ప్రజల్లో వచ్చేసిందని చురకలు అంటించారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామాల్లో పార్టీల పేరుతో దాడులు చేశారని ఆగ్రహించారు. పోలవరం ఇపుడే నిర్మాణం జరుగుతుందనే భ్రమ కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నాలుగు నెలల్లో ఎపి ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలను మా ప్రభుత్వం నీ విమర్శించిన మీడియా ఇప్పుడు రాయడం లేదన్నారు. 2005లో పోలవరం పనులు ప్రారంభం కాగా ఇప్పుడు చంద్రబాబు తానే ప్రారంభించినట్లు ప్రచారం చేస్తున్నారని నిప్పులు చెరిగారు ఏపీ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.

# రాణాల ప్రతాపానికి ప్రతీక



రాజ్ మహల్... తాజ్ మహల్ కాదు, రాజ్ మహలే. రాజస్థాన్‌లో చల్లటి నగరం ఉదయ్‌పూర్‌లో ఉందీ రాజ్‌మహల్. రాజస్థాన్ అనగానే విస్తారమైన ఎడారి, ఇసుక తిన్నెలు, ఎండకు మిలమిల మెరుస్తున్న ఇసుకలో సుదూర ప్రయాణం చేస్తున్న ఒంటె అడుగు జాడలు గుర్తొస్తాయి. దీనికి పూర్తి భిన్నంగా ఉంటుంది ఉదయ్‌పూర్. నగరంలో ఎటు వెళ్లినా ఒక వాటర్ బాడీ కనిపిస్తుంది. కనుచూపు మేరలో ఆరావళి పర్వతాలు పచ్చగా ఉంటాయి. ఆ పచ్చదనానికి దీటుగా నగరంలో కోటలోపల ప్యాలెస్‌ల మీద కూడా చెట్లు ఉంటాయి. వాటిని చెట్లు అనకూడదు, మహావృక్షాలవి. కొండ శిఖరం, వాలును ఆసరాగా చేసుకుని నిర్మించిన ప్యాలెస్‌లో చెట్ల మొదళ్లు మూడో అంతస్థులో ఉంటాయి. రాజ్‌మహల్ పేరుతో నిర్మించినప్పటికీ సిటీప్యాలెస్‌గా వ్యవహారంలోకి వచ్చింది. ఈ ప్యాలెస్ గురించి చెప్పుకునే ముందు పద్మావత్ సినిమాలో చూసిన చిత్తోరగఢ్‌ను గుర్తు చేసుకోవాలి. మహారాణా ఉదయ్ సింగ్ (రాణాప్రతాప్ తండ్రి) పుట్టిన కోట అది. అది అన్యాక్రాంతమైన తర్వాత ఉదయ్‌సింగ్ ఈ నగరాన్ని నిర్మించి ఇక్కడి నుంచే పాలన కొనసాగించాడు. నగరం శత్రుదుర్భేద్యంగా ఉండాలి, అదే సమయంలో నీటికి ఇబ్బంది లేకుండానూ ఉండాలనే ఉద్దేశంతో కొండలు, సరస్సుల మధ్య నిర్మించాడు. అందుకే దీనిని లేక్ సిటీ, కశ్మీర్ ఆఫ్ రాజస్థాన్ అంటారు.

### వంట పాత్రలు... ఇనుప కవచాలు

సిటీ ప్యాలెస్... పిచోలా సరస్సు ఒడ్డున ఉంది. సిటీ ప్యాలెస్ ఎక్స్‌టీరియర్ వ్యూ అది కూడా ఒక వైపు కవర్ చేయాలంటే పిచోలా లేక్‌లో బోట్ షికారు చేయాలి. రాణి వంట గది ప్యాలెస్ లోపల ఉంటుంది. సిసోడియా రాజ వంశీయులు సూర్యుడిని ఆరాధిస్తారు. రోజూ సూర్యుడికి నైవేద్యం పెట్టిన తర్వాత మాత్రమే భోజనం చేస్తారు. ప్యాలెస్‌లోపల అనేక చోట్ల సూర్యుడి లోహపు రూపాలుంటాయి. శీతాకాలంలో మబ్బు పట్టి సూర్యుడు కనిపించని రోజుల్లో లేత కిరణాలు ఆ లోహపు సూర్యుడి ప్రతిమ మీద ప్రతిబింబిస్తాయి. ఆ ప్రతిబింబానికి నమస్కారం చేసి వంటకాలు నివేదన చేస్తారు. సూర్యుడికి నివేదించే వంటలను ప్యాలెస్ లోపలి వంటగదిలో రాణి స్వయంగా చేయడం ఆనవాయితీ. ప్యాలెస్ ద్వారాలు ఆకాశమంత ఎత్తులో ఉన్నాయా అనిపిస్తాయి. తల పైకెత్తి చూడాలి. కొన్ని గదుల్లోకి మాత్రం నడుము వరకు వంగి వెళ్లాలి. శత్రువులు దాడి చేసినప్పుడు రక్షణ కోసం ఆ ఏర్పాటు. కొన్ని గదుల్లో యుద్ధ సామగ్రి ఉంటుంది. మహారాణా ప్రతాప్ భుజాల నుంచి మోకాళ్ల వరకు ధరించిన ఇనుప కవచం మన ఎత్తు ఉంటుంది. దానిని చూస్తూ ఆశ్చర్యపోయే లోపు గైడ్ పక్కనే ఉన్న గుర్రాన్ని చూపిస్తాడు. అది చేతక్ నమూనా. మహారాణా ప్రతాప్ సింగ్ గుర్రం పేరు చేతక్. తెల్లగా ఉంటుంది. ఆ గుర్రం నమూనా తయారు చేసి చేతక్ ధరించిన కవచాన్ని ధరింపచేశారు. రాజు ఒక్క ఉదుటున ఆ గుర్రం మీదకు ఎక్కాలంటే రాజు ఎత్తు ఎంత ఉంటుంది! అనే సందేహాన్ని ఎదురుగా ఉన్న కవచం నివృత్తి చేస్తుంది. ప్యాలెస్‌లో రాణి గది ఎదురుగా శిలరాతి బెంచ్ ఉంటుంది. రాజు మందిరానికి వచ్చినప్పటికి రాణి అలంకరణ పూర్తి కాకపోతే, అలంకరణ పూర్తయ్యే వరకు రాజు ఆ ఆసనం మీద కూర్చుని ఎదురు చేసేవాడని గైడ్ చెప్పినప్పుడు పర్యాటకుల పెదవుల మీద ఓ చిరునవ్వు విరుస్తుంది. ప్యాలెస్ లోపల కొంత భాగంలో రాజకుటుంబం నివసిస్తోంది. కొంత భాగంలోనే పర్యాటకులను అనుమతిస్తారు.

# అమ్మో.. ప్లాస్టిక్ భూతం!

**ప్రపంచాన్ని కమ్మేస్తున్న ప్లాస్టిక్ మహమ్మారి..**

**ఏటా 25.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల విడుదల**

**ఇందులో రీసైక్లింగ్‌కు నోచుకోని 5.21 కోట్ల టన్నులు**

**వీటిలో 18 శాతం భారత్ నుంచే..**

**ఏటా భారత్‌లో 93 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు**

**చైనా కంటే భారత్‌లోనే అత్యధిక ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి**

**లీడ్స్ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి**



అమరావతి: భారత్‌ను ప్లాస్టిక్ భూతం భయపెడు తోంది. విచ్చలవిడి వినియోగంతో కాలుష్యం కమ్మేస్తోంది. జనాభాతో పాటు ప్లాస్టిక్ వాడకం పెరుగుతుండటంతో ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఫలితంగా ప్రపంచంలోనే ప్లాస్టిక్ ఉద్గారాలకు భారత్ నిలయంగా మారుతోంది. నేచర్ జర్నల్‌లో ప్రచురించిన లీడ్స్ విశ్వవిద్యాలయ (ఇంగ్లడ్) బృందం అధ్యయనం ప్రకారం సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సౌకర్యాలు లేకపోవడంతో అత్యంత ఎక్కువ ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేస్తున్న దేశాల జాబితాలో చైనాను దాటుకుని భారత్ అగ్రస్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా 25.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఏటా ఉత్పత్తి అవుతున్నాయి. వీటితో 2 లక్షల ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌ను నింపొచ్చని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. అయితే 5.21 కోట్ల టన్నుల వ్యర్థాలు రీసైక్లింగ్ కాకపోవడంతో ఎక్కువ భాగం పర్యావరణంలోకి ప్రవేశించి కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తున్నట్టు నివేదిక చెబుతోంది. ఇందులో దాదాపు ఐదో వంతు (18 శాతం) భారత్ నుంచే వస్తుండటం గమనార్హం. ఈ క్రమంలోనే చైనాలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా వస్తున్నప్పటికీ అక్కడి రీసైక్లింగ్ వ్యవస్థ ద్వారా వాటిని నియంత్రిస్తున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. దక్షిణాసియా, సబ్-సహారా ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాల్లోనే ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా ఉన్నట్టు పరిశోధకులు గుర్తించారు. భారత్ తర్వాత నైజీరియా, ఇండోనేషియా, చైనా ప్లాస్టిక్ ఉద్గారాల్లో పోటీపడుతున్నాయి. యూకే మాత్రం 4 వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలతో 135వ ర్యాంకు పొందింది.

**ఏటా వివిధ దేశాలు ఉత్పత్తి చేస్తూ నిర్వహణకు నోచుకోని ప్లాస్టిక్ వ్యర్థాలు (లక్షల టన్నుల్లో)**

**ఆరోగ్యానికి ముప్పు**

ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాస్టిక్ కాలుష్య కారకాలకు కారణం అవుతోంది. జనాభా పెరుగుదలకు తోడు ఆదాయ వనరులు పెరగడంతో విలాసాల జీవితం దగ్గరవుతోంది. ఫలితంగా ఎక్కువ వ్యర్థాలు బయటకొస్తున్నాయి. దీంతో దేశంలో వ్యర్థాల నిర్వహణను చేపట్టడం సవాల్‌గా మారింది. దేశంలో డంపింగ్ యార్డుల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోతోంది. ఇక్కడ సగటున ప్రతి వ్యక్తి రోజుకు 0.12 కేజీల వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అయితే, దేశంలో 95 శాతం వ్యర్థాలను సేకరిస్తున్నట్టు చెబుతున్నప్పటికీ.. వీటిలో గ్రామీణ ప్రాంతాలు, విచ్చలవిడిగా తగలబెడుతున్న వ్యర్థాలు, అనధికారికి రీసైక్లింగ్‌లోని వ్యర్థాలను లెక్కించడం లేదని అధ్యయనం పేర్కొనడం గమనార్హం. మరోవైపు ప్లాస్టిక్‌ను బహిరంగంగా కాల్చడం ద్వారా కార్బన్ మోనాక్సైడ్ వంటి విషపూరిత రసాయనాలు విడుదల అవుతున్నాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, కేన్సర్ సహా అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తోంది.




**20 దేశాల నుంచే 69 శాతం వ్యర్థాలు**

ప్రపంచంలో 69 శాతం వ్యర్థాలు 20 దేశాల నుంచే వస్తున్నట్టు అధ్యయనం నమోదు చేసింది. ఇందులో 4 తక్కువ ఆదాయ, 9 తక్కువ మధ్య ఆదాయ, 7 ఉన్నత మధ్య ఆదాయ దేశాలున్నాయి. అధికాదాయ దేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి రేటు ఎక్కువగా ఉంది. మరోవైపు ప్రపంచంలో రీసైక్లింగ్ చేయని ప్లాస్టిక్‌లో దాదాపు 43 శాతం చెత్తగా మారి పర్యావరణాన్ని కలుషితం చేస్తోంది. అయితే.. అత్యంత ప్లాస్టిక్ ఉద్గారాలను విడుదల చేస్తున్న దేశాల్లో చైనా నాలుగో స్థానంలో ఉంటే.. అక్కడ సగటున రోజులో ఒక వ్యక్తి ఉత్పత్తి చేస్తున్న వ్యవర్థాలు తక్కువగా ఉండటంతో 153వ స్థానంలో నిలిచింది. ఈ విషయంలో భారత్ 127వ స్థానంలో ఉంది.

# జగన్ పాలనలో తలసరి ఆదాయం భారీగా పెరుగుదల

- గత ఐదేళ్లలో రూ.88,448 పెరిగిన రాష్ట్ర తలసరి ఆదాయం
- గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలనలో పెరుగుదల రూ.60,128 మాత్రమే
- బాబు పాలనలో చివరి ఏడాది రూ.1,54,031గా ఉన్న రాష్ట్ర తలసరి ఆదాయం..
- జగన్ పాలన(2023-24)లో రూ.2,42,479కి పెరుగుదల
- వైఎస్ జగన్ పాలనలో జాతీయ సగటును మించి పెరుగుదల
- 2023-24 దేశ ఆర్థిక వ్యవస్థ గణాంకాల నివేదికలో ఆర్‌బీఐ వెల్లడి





అమరావతి: కోవిడ్ సంక్షోభం వెంటాడినా.. నవరత్నాల పథకాలతో ప్రజలకు అండగా నిలిచి రాష్ట్ర ఆదాయం పెరగడానికి నాటి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేష కృషి చేసింది. దాని ఫలితంగా ఐదేళ్ల జగన్ పాలనా కాలంలో రాష్ట్ర తలసరి ఆదాయం భారీగా పెరిగింది. ఈ విషయం 2023-24 దేశ ఆర్థిక వ్యవస్థ గణాంకాలతో ఆర్‌బీఐ హ్యాండ్ బుక్‌లో స్పష్టమైంది. శుక్రవారం విడుదలైన ఆ హ్యాండ్ బుక్‌లో గత పది సంవత్సరాల్లో వివిధ రాష్ట్రాల్లో తలసరి ఆదాయం పెరుగుదల వివరాలను ఆర్‌బీఐ వెల్లడించింది. గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలన కన్నా వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలోనే రాష్ట్ర తలసరి ఆదాయం ఎక్కువగా పెరిగినట్లు ఆర్‌బీఐ పేర్కొంది. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు చంద్రబాబు పాలనలో తలసరి ఆదాయం రూ. 60,128 మాత్రమే పెరిగింది. అదే 2019-20 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు వైఎస్ జగన్ పాలనలో తలసరి ఆదాయం రూ. 88,448 పెరిగిందని ఆర్‌బీఐ గణాంకాలు చెబుతున్నాయి.

### చంద్రబాబు పాలనను తలదన్నేలా

గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలన కాలాన్ని తలదన్నేలా.. వైఎస్ జగన్ పాలన కాలంలో ప్రతి ఏడాది కూడా జాతీయ సగటు తలసరి ఆదాయాన్ని మించి రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుదల నమోదైంది. 2019-20లో దేశ జాతీయ సగటు తలసరి ఆదాయం రూ. 1,52,504 ఉండగా.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అది రూ. 2,14,951కు చేరింది. ఇదే సమయంలో 2019-20లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 1,60,341 ఉండగా 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి అది రూ. 2,42,479కు చేరింది.

### జీవన ప్రమాణాలు పెరిగిన ఫలితంగా..

ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయనడానికి, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందనడానికి తలసరి ఆదాయం కొలమానంగా నిలుస్తుంది. రాష్ట్రం లేదా ప్రాంతం మొత్తం ఆదాయాన్ని అక్కడి జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం వస్తుంది. రాష్ట్ర జనాభా ఆర్థిక శ్రేయస్సును తలసరి ఆదాయం సూచిస్తుంది. తలసరి ఆదాయం పెరిగింది అంటే ప్రజలు వస్తువులు, సేవలపై ఖర్చు చేయడానికి ఎక్కువ డబ్బును కలిగి ఉన్నట్లు అర్థం. ఏదైనా రాష్ట్రం లేదా ప్రాంతం అభివృద్ధికి కొలమానం కూడా తలసరి ఆదాయం పెరుగుదలే. కోవిడ్ సమయంలో వ్యవసాయంతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోకుండా వైఎస్ జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అలాగే వివిధ వర్గాల ఆదాయ మార్గాలను పెంచేందుకు, ఆయా రంగాల్లో ఆర్థిక కార్యకలాపాలు సజావుగా సాగేందుకు తగిన వాతావరణాన్ని కూడా ఆనాటి ప్రభుత్వం కల్పించింది. ప్రజల చేతుల్లోకి డబ్బులు చేరవేస్తేనే ఆర్థిక రంగానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో నవరత్నాల పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా నగదును బదిలీ చేసింది. ఫలితంగా రాష్ట్ర తలసరి ఆదాయంలో భారీగా పెరుగుదల నమోదైంది. అంతే కాకుండా గత ఐదేళ్లలో దేశ జాతీయ సగటు తలసరి ఆదాయాన్ని మించి రాష్ట్ర తలసరి ఆదాయం పెరిగింది. కోవిడ్ లాంటి సంక్షోభాలు లేకపోయినా చంద్రబాబు 2014-15 నుంచి 2018-19 వరకు ఐదేళ్ల పాలనలో రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుదల తక్కువగానే ఉంది.

# కేరళలో మరో నిఫా మరణం




మలప్పురం : కేరళలో మరో నిఫా మరణం నమోదు అయింది. వంతూరులోని తిరువల్లి పంచాయతీలో నిఫా సోకి యువకుడు మృతి చెందాడు. ఈ నేపథ్యంలో పంచాయతీలోని 4, 5, 6, 7 వార్డులు, మంపట్ పంచాయతీలోని 7వ వార్డులను కంటైన్‌మెంట్ జోన్‌లుగా జిల్లా కలెక్టర్ వీఆర్ వినోద్ ప్రకటించారు. ఈ ప్రాంతాలకు ప్రోటోకాల్ ప్రకారం పరిమితులు ఉంటాయని, ఈ వార్డుల్లో నిర్వహించే ప్రవక్త దినోత్సవాన్ని మరో రోజుకు వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేనప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని జిల్లా కలెక్టర్ అభ్యర్థించారు. ఆగస్ట్ 23న బెంగళూరు నుంచి ఇంటికి వచ్చిన యువకుడు.. బెంగళూరులో కాలికి గాయం కావడంతో ఆయుర్వేద చికిత్స కోసం ఇంటికి వచ్చాడు. ఈ సమయంలో అతనికి జ్వరం వచ్చిందని వాండూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. జ్వరం తగ్గకపోవడంతో ఈ నెల 5న పెరింతల్మన్నలోని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

## గుజరాత్‌లో 'ఎక్స్‌పో' ప్రారంభం..

# చంద్రబాబుతో ముచ్చటించిన మోడీ!



న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ నుంచి భారత్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో ప్రధాని మోడీ గ్లోబల్ ఎన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్, ఎక్స్‌పో రాష్ట్ర రాజధాని గాంధీనగర్‌లో ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగనుంది. అయితే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఈ సదస్సుకు హాజరయ్యారు. అయితే, ఎక్స్ పో ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ..చంద్రబాబు అప్యాయంగా పలకించారు. చంద్రబాబుతో చేయి కలిపి కాసేపు ముచ్చటించారు. వీరి సంభాషణను అక్కడున్న వారంతా ఆసక్తిగా గమనించారు. ఈ వేడుకకు గుజరాత్ సీఎం సహా పలువురు కేంద్రమంత్రులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. ఇదిలాఉండగా, ఎన్డీయే కూటమిలో భాగమైన చంద్రబాబుకు కేంద్రం నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రానికి మెజార్టీ సీట్లు తగ్గడంతో చంద్రబాబు సపోర్టుతో మూడోసారి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.

# విశాఖకు మరో వందే భారత్ రైలు

**అమరావతి,:** విశాఖకు మరో వందేభారత్ రైలు అందుబాటులోకి రానుంది. దుర్గ్-విశాఖపట్నం వందేభారత్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇప్పటికే విశాఖపట్నం- సికింద్రాబాద్, భువనేశ్వర్- విశాఖపట్నం, సికింద్రాబాద్- విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది విశాఖపట్నం నుంచి ప్రయాణించే నాలుగోది అవుతుంది. రాయ్‌పుర్-విజయనగరం మార్గంలో ఇది మొదటిది. దుర్గ్-విశాఖపట్నం వందే భారత్.. దుర్గ్ నుంచి వారానికి 6 రోజులు 05.45 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు 13.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం-దుర్గ్ వందే భారత్ విశాఖపట్నం నుంచి వారానికి 6 రోజులు 14.50 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు రాత్రి 22.50 గంటలకు దుర్గ్ చేరుకుంటుంది. ఈ నెల 20 నుంచి ఈ రైలు రెగ్యులర్‌గా తిరగనుంది. నాగ్‌పూర్-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహ్మదాబాద్ నుంచి ఇవాళ సాయంత్రం 4.15 గంటలకు వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభిస్తారు. నాగ్‌పూర్‌లో బయల్దేరే ఈ రైలు సికింద్రాబాద్ స్టేషన్‌కు రాత్రి 10.45 గంటలకు చేరుకోనుంది. ఈ రైలుకు స్వాగతం పలికేందుకు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ స్టేషన్‌లో ఏర్పాట్లు చేస్తోంది. సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది.



## ఏపీ పీసీబీ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్య.. ఉత్తర్వులు జారీ!



**అమరావతి,:** ఏపీ కాలుష్య నియంత్రణా మండలి చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్య నియామకం అయ్యారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు సీఎస్ నీరబ్ కుమార్ పీసీబీ చైర్మన్ బాధ్యతలు చూస్తున్న విషయం తెలిసిందే. అంతకుముందు మాజీ సీఎస్ సమీర్ శర్మ సైతం పీసీబీ చైర్మన్‌గా పని చేశారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు ఆయన అనుకూలంగా పని చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆయన పీసీబీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. దీంతో కూటమి ప్రభుత్వంలో సీఎస్‌గా పని చేస్తున్న నీరబ్ కుమార్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం నీరబ్ స్థానంలో ఆ బాధ్యతలను రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్యను ప్రభుత్వం అప్పగించింది. అందుకు సంబంధించి తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా, గత ప్రభుత్వానికి అనుకూలులు అని పేరు తెచ్చుకున్న వారిని చంద్రబాబు ప్రభుత్వం మార్చి వారి స్థానాల్లో వేరే వారికి అవకాశం ఇస్తోంది.

# కేజ్రీవాల్‌ను కలవనున్న మనీష్ సిసోడియా




ఢిల్లీ : ఆప్ సీనియర్ నాయకుడు మనీష్ సిసోడియా సోమవారం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కలవనున్నారు. కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో ఈ భేటి ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రజలు కేజ్రీవాల్ కు "నిజాయితీ సర్టిఫికేట్" ఇచ్చే వరకు ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోకూడదని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆప్ జాతీయ కన్వీనర్ మాట్లాడుతూ "ప్రజలు తమను నిజాయితీపరులమని చెప్పినప్పుడు మాత్రమే "కేజ్రీవాల్ ముఖ్యమంత్రి, మనీష్ సిసోడియా డిప్యూటీ సిఎంలుగా ఉంటారని అన్నారు. సోమవారం పార్టీ కార్యకర్త ఒకరు మాట్లాడుతూ " కేజ్రీవాల్, సిసోడియా ఈ రోజు సమావేశం కానున్నారు. కేజ్రీవాల్ నిర్ణయం తర్వాత ఇది మొదటి సమావేశం. ఈ సమావేశంలో తదుపరి ముఖ్యమంత్రిపై కూడా చర్చ జరిగే అవకాశం ఉందన్నారు." సివిల్ లైన్స్‌లోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఈ సమావేశం జరగనుంది. ఎక్సైజ్ పాలసీ అక్రమాస్తుల కేసులో శుక్రవారం తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్, తాను రెండు రోజుల్లో ఆప్ ఎమ్మెల్యేల సమావేశం నిర్వహిస్తానని, సిఎం పదవిని తన పార్టీ సహచరులలో ఒకరు బాధ్యతలు స్వీకరిస్తారని చెప్పారు. ఈ ప్రకటనతో కేజ్రీవాల్ భార్య సునీత, మంత్రులు అతిషి మరియు గోపాల్ రాయ్‌ల పేర్లు తెరపైకి వచ్చాయి.

## ఒకే దేశం - ఒకే ఎన్నిక ... మరోమారు తెరపైకి తెచ్చిన బీజేపీ!!




ఒకే దేశం.. ఒకే ఎన్నిక (జమిలి ఎన్నికల) అంశాన్ని కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మరోమారు తెరపైకి తెచ్చింది. ఒకే దేశం - ఒకే ఎన్నిక అన్న తమ ఎన్నికల హామీ ముందుకు ఈ దఫాలోనే ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ తన భాగస్వామ్య పార్టీలతో కలిసి సిద్ధమవుతుంది. ప్రస్తుత ఎన్డీయే పాలనలోనే జమిలి ఎన్నికల నిర్వహణ మొదలవుతుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. జమిలి ఎన్నికలకు సంబంధించి త్వరలో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న ఈ సమయంలో ఈ అంశం తెరపైకి రావడం గమనార్హం. గత నెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోడీ ఎర్రకోట నుంచి జమిలి ఎన్నికలను ప్రస్తావించారు. దేశ వ్యాప్తంగా ఏటా ఏవో ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతుందంటూ వ్యాఖ్యానించారు. దీని నుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలో పరిష్కారమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దిశగా అన్ని రాష్టరాలు ముందుకు రావాలని కూడా ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్‌పై ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటయింది. తొలి దశల్లో లోక్‌సబ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని మార్చిలో ప్రతిపాదించారు. వంద రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని, దేశ వ్యాప్తంగా ఎన్నికల చక్రాన్ని సమకాలీకరించాలని కమిటీ సిఫార్సు చేసింది. దీంతో జమిలి ఎన్నికల అంశం మరోమారు తెరపైకి వచ్చింది.

# ప్రపంచ వచనాలు



'పాప పుణ్యాలనేటటువంటివి/ మీ చేతుల్లో ఉన్నవి/ అయ్యా అంటే స్వర్గం/ ఒరే అంటే నరకం/ కూడల సంగమదేవా!' ఇది బసవన్న చెప్పిన ఎన్నో వచనాల్లో ఒకటి. కన్నడిగుల విశిష్ట సారస్వతం వారి 'వచనాలు'. కన్నడ ఉపనిషత్తులుగా ఇవి కీర్తినొందాయి. వీరశైవ భావధార ఉద్ధృతంగా ప్రవ హించిన పన్నెండో శతాబ్దంలో ఇవి వెలువడ్డాయి. ఈ వచనకారులు ఒక్కరు కాదు, లెక్కకు మిక్కిలి. 'పారేనదికి/ ఒళ్లంతా కాళ్లు/ మండే నిప్పుకి/ ఒళ్లంతా నోళ్లు/ వీచే గాలికి/ ఒళ్లంతా చేతులు/ గుహేశ్వరా/ నీ వాళ్లకి/ ప్రతి అంగం లింగమే' అన్నాడు అల్లమ ప్రభు. ఛందస్సును అనుసరించకుండా, పాండిత్య ప్రకర్ష లేకుండా, సరళంగా, భావ ప్రధానంగా రాసిన ఈ వచనాలు అందులోని పదాల తూగు వల్ల ఒక లయను కలిగివుంటాయి. కొంతమంది శాస్త్రీయ సంగీత గాయకులు వీటిని ఆలపించడం కద్దు. మానవత్వాన్నీ, కాయక ధర్మాన్నీ ఈ వచనాలు చాటిచెప్పాయి. కులాల మధ్య, స్త్రీ పురుషుల మధ్య తేడాలను నిరసించాయి. జంగముడు ఏ కులానికి, ఏ వృత్తికి చెందినవాడైనప్పటికీ శివునిలా పూజనీయుడేబీ సహపంక్తి భోజనాదులకు అర్హుడే. ఈ విశాల దృక్పథంతో చెప్పి నందువల్లే వచనాలు భక్తేతరుల ఆదరణనూ చూరగొన్నాయి. వీరశైవ భక్తులను 'శరణులు' అన్నారు కాబట్టి, వాళ్లు రాసింది 'శరణ సాహిత్యం' అయ్యింది. ఈ సాహిత్యాన్ని మరింతగా ప్రపంచానికి చేరువ చేసే ప్రయత్నాలను బెంగళూరులోని 'బసవ సమితి' చేస్తోంది. 173 మంది వచనకారుల ఎంపిక చేసిన 2,500 వచనాలను వివిధ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో భిన్న భాషల్లోకి అనువదింప జేస్తోంది. ఇప్పటికే అరబ్బీ, పర్షియన్ లాంటి సుమారు 30 జాతీయ, అంతర్జాతీయ భాషల్లోకి అనువాదమైన వీటిని 2025 జనవరి కల్లా స్పానిష్, జర్మన్, జపనీస్, చైనీస్, ఫ్రెంచ్, నేపాలీల్లోకి తెచ్చే ప్రయత్నాల్లో ఉంది. పన్నెండో శతాబ్దంలో కళ్యాణకటకము నేలిన బిజ్జలుని కొలువులో బసవేశ్వరుడు మంత్రిగా పనిచేశాడు. వీరశైవ మతానికి ఎనలేని ప్రాబల్యాన్ని కల్పించాడు. బసవడు ఎంతటి కవియో అంతటి తాత్వికుడు. 'ఉన్నవాళ్లు/ గుళ్లు గోపురాలు కట్టిస్తారు/ లేనివాణ్ణి/ నేనేమి చెయ్యాలి?/ నా కాళ్ళే స్తంభాలు/ కాయమే కోవెల/ శిరసే బంగారు శిఖరం/ కూడల సంగమదేవా! విను/ చెడితే స్థావరం చెడుతుంది గాని/ జంగమం చెక్కుచెదరదు' అన్నాడు. బసవన్న స్థాపించిన ఆధ్యాత్మిక సంఘం 'అనుభవ మంటపం'. దానికి వేదిక ఆయన ఇల్లే. దీనికి అధ్యక్షుడు అల్లమ ప్రభు. అధ్యక్ష సింహాసనం పేరు శూన్య సింహాసనం. అనుభవ మంటపం అనే ఆలోచనే మేధా మథనానికీ, ప్రజాస్వామిక భావమార్పిడికీ ఉత్తేజాన్ని ఇచ్చేది. ఇందులో సుమారు 300 మంది శరణులు పాల్గొనేవారు. వాళ్లలో 'వీరరాగిణి' అక్క మహాదేవి సహా 36 మంది స్త్రీలు ఉండటం విశేషం. వీరిలో రకరకాల వృత్తులవాళ్లు ఉన్నారు. 'కట్టెలమ్ముకొనే మోళిగెయ మారయ్య, చెప్పులు కుట్టే మాదార చెన్నయ్య, తోళ్లు పదునుపెట్టే దోహర కక్కయ్య, బట్టలుతికే మడివాల మాచయ్య, వెదురు బుట్టలల్లే మేదర కేతయ్య, పడవ నడిపే అంబిగర చౌడయ్య...' వీళ్లు 'రామనాథా', 'సకలేశ్వరదేవా', 'అమరగుండ మల్లికార్జునా', 'సిద్ధ మల్లికార్జునా' అంటూ తమ ఇష్టదైవాలను మకుటంగా చేర్చుకొని తమ వచనాలను చెప్పారు. 'పిడకలు ఏరటంలోనే/ అయిపోతోంది బ్రతుకంతా/ ఇక నేను/ అన్నం వండేదెప్పుడు,/ తినేదెప్పుడు? కూడల సంగమదేవా' అన్నాడు బసవన్న. 'సువిశాలమైన కన్నడ సాహిత్య క్షేత్రంలో విహరిస్తుంటే వచనాల దగ్గరకు వచ్చేసరికి మనం ఒక తపోవనంలో అడుగు పెట్టినట్లుగా అనిపిస్తుంది. అక్కడ మనకు తారసపడేవారందరూ రుషులూ, సాధువులే! కల్మషంతో నిండిన మనుషుల అంతరంగాలు శుభ్రపడటానికి వారి బోధలు చాలు అనిపిస్తుంది' అంటారు ఈ వచనాల్లో కొన్నింటిని 'మాటన్నది జ్యోతిర్లింగం'గా పాతికేళ్ల క్రితమే తెలుగులోకి అనువదించిన దీవి సుబ్బారావు. తెలుగులో మొట్టమొదట మల్లికార్జున పండితుడు 'శివతత్వ సారం'లో బసవన్నను స్తుతించాడు. పాల్కురికి సోమనాథుడు ద్విపదల్లో బసవ పురాణము రచించి వీరశైవాన్ని ప్రచారం చేశాడు. ఒక తెలుగు కవి తొలిసారిగా రాసిన స్వతంత్ర పురాణం ఇది. శివభక్తులకు శ్రీశైలం మహోజ్జ్వల సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లింది. బసవన్నకు ముందువాడని చెప్పే దేవర దాసిమయ్య శ్రీశైలం వచ్చి ఆగమాలు, పురాణాలు చదువుకొన్నాడు. అల్లమ ప్రభు శ్రీశైలంలో సమాధి నొందాడు. అక్క మహాదేవి శ్రీశైల కదళీవనంలో కాలం గడిపింది. 'కొండల్లో కాక కంచెల్లో ఆడుతుందా నెమలి? /కొలనుల్లో కాక కాలువల్లో ఈదుతుందా హంస/ ...చెన్నమల్లికార్జునుడు కాక అన్యుల్ని తలుస్తుందా నా మనస్సు?' అంటూ తన జీవితాన్ని ఆ చెన్నమల్లికార్జునుడికే అర్పించుకుంది. 'మిణుగురులు ఎగిరితే/ నా ఆకలిదప్పులు అణగారినాయనుకొంటా/ మబ్బులు కరిగితే/ నా స్నానం కొరకు పంపిన జలమనుకొంటా/ కొండరాయి జారిపడితే/ నా తల్లో తురిమిన పూవనుకొంటా/ నా కంఠం తెగితే/ చెన్నమల్లికార్జునా!/ అది నీకర్పితమనుకొంటా' అని పాడుకుంది. ఆమె తపస్సు చేసిందని చెప్పే 'అక్క మహాదేవి గుహలు' ఏ శ్రీశైల యాత్రికుడికైనా దర్శనీయ స్థలం. 'ఆవగింజంత సుఖానికి/ సాగరమంత సంకటం/ తన్నే కోల్పోయి/ నిధిని సాధించానంటే/ అందమేముంది?/ గుహేశ్వరా' అన్నాడు అల్లమ ప్రభు. భక్తి పరవశంలో రాసినవైనప్పటికీ, అంతకుమించిన తాత్విక చింతననూ, మానవ స్వభావాన్నీ ఈ వచనాలు ఆవిష్కరించాయి. అంతేనా? ప్రతి భాషా మేలిమి సాహిత్యాన్నీ అలా పూనిక వహించి ఎల్లలు దాటించాలన్న ప్రేరణను కూడా ఇస్తున్నాయి.


# 'విమోచనం' అనడానికి బెరుకెందుకు




ఈ 17 సెప్టెంబరును 'ప్రజాపాలన దినోత్సవంగా' నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. 2022 సెప్టెంబరు 17నుండి రెండు సంవత్సరాలు ఆజాదికా అమృతోత్సవాన్ని పురస్కరించుకొని విమోచనదినంగా ఉత్సవాలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. కేంద్ర హోంశాఖామంత్రి సికింద్రాబాదు పరేడు గ్రౌండులో 17 సెప్టెంబర్ విమోచనదినం సందర్భంగా గత సంవత్సరం వరకు అధికారికంగా ఉత్సవాలలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు రెండుసార్లు ఈ రోజును "జాతీయ సమైక్యతా దినంగా" రెండు సంవత్సరాలు నిర్వహించారు. కేంద్ర హోంమంత్రిత్వశాఖ 12.03.2014 నాడు గెజిట్ నోటిఫికేషన్ ఇస్తూ, 17 సెప్టెంబరు నాడు విమోచన ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని ఉత్తర్వులను జారీచేసింది ఇంతవరకు ఈ రోజును విమోచనదినం, విలీనదినం, విద్రోహదినం అని ఉద్యమాల ముందు, ఉత్సవాల ముందు ప్రచారం జరిగేది. కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులలో విమోచన, విలీనం, రెండు పదాలూ ఉన్నాయి. 1999 నుండి జరగని ఉత్సవం చివరికి ఏదో పేరు మీద అధికారికంగా జరుగుతుందని కొంతవరకు ఆనాడు సంతృప్తి పొందారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఈ 17 సెప్టెంబరును "ప్రజాపాలన దినంగా" నిర్వహించాలని ఉత్తర్వులను జారీచేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సికింద్రాబాదు పరేడు మైదానంలో కేంద్ర హోంశాఖామాత్యులు 'విమోచన'మని, మిగతా రాష్ట్రంలో ఇక్కడి ప్రభుత్వం "ప్రజాపాలన" అని ఉత్సవాలను నిర్వహించడం పరస్పర వైరుధ్యంగా ఉంటుంది. రాజ్యాంగబద్ధం కాదు. నిజానికి, ఆ 17 సెప్టెంబర్ నాటికి ప్రజాపాలన లేదు. పోలీసు చర్య తరువాత, హైదరాబాదు సంస్థానం విమోచన పొందింది, భారతదేశంలో విలీనం అయింది. వెంటనే జె.ఎన్ చౌదరి, మిలిటరీ గవర్నర్ అఫ్ హైదరాబాద్ స్టేట్‌కు నియమించబడి 1949 వరకు ఉన్నారు. తరువాత ఎం.కె వేల్లోడిని భారత ప్రభుత్వం సి.ఎంగా నియమించింది. 1952లో బూర్గుల రామకృష్ణారావు ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రి అయినాకనే ప్రజాపాలన మొదలయినట్టు లెక్క. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ 1998 సెప్టెంబర్ 17నాడు విమోచన స్వర్ణోత్సవాన్ని నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎల్.కె ఆడ్వానీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేలాదిమంది ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్యన సమరయోధులైన ప్రతి ఒక్కరి దగ్గరికి ఆడ్వానీ స్వయంగాపోయి సన్మానం చేసినారు. కీ.శే. వందేమాతరం రామచందర్‌రావు, నిజాం వాహనం పైన బాంబు విసిరిన పవార్ గారితో పాటు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు హాజరైనారు. ప్రస్తుత హోంమంత్రి అమిత్ షా రెండు సంవత్సరాల క్రితం సికింద్రాబాదు పరేడు గ్రౌండులో విమోచన ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడంవల్ల ప్రజల కల నెరవేరింది. మహారాష్ట్రలో 2001లో, కర్ణాటకలో 2009లో 17 సెప్టెంబర్‌ను విమోచనదినంగా ఉత్తర్వులు జారీచేసి ఉత్సవాలను జరుపుతున్నారు. ఈ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. ఇంకా తెలంగాణాలో విమోచన పదంపై మీమాంస కొనసాగడం విచారకరం. తెలంగాణా విమోచన కోసం హైదరాబాద్ సంస్థానంలోని ప్రతి గ్రామంలో పోరాటాలు జరిగినాయి. అతి సామాన్యులైన స్త్రీ పురుషులు ధృఢచిత్తులై సైనికులుగా పోరాడిన దృశ్యాలు, వారి త్యాగాలు అనన్యసామాన్యం. రాబోయే తరాలకు ఆనాటి అమరవీరుల చరిత్ర ప్రేరణదాయకం. గగుర్పాటు కలిగించే సాహసిక ఘట్టాలు ఎన్నో ఈ ఉద్యమ చరిత్రలో ప్రజ్వలించినాయి. ఈ జ్వాలనే పోలీసు చర్యకు సుగమమైన మార్గాన్ని ఏర్పాటు చేసింది. సమరయోధులు చిరస్మరణీయులు. వారు బలిదానం చేసిన స్థలాలు స్ఫూర్తినిచ్చే స్మృతి చిహ్నాలు. ఆనాడు పోరాటమే జరగకపోతే, హైదరాబాదు సంస్థానం ప్రత్యేక దేశంగా అవతరించిఉంటె, భారతదేశ పటమే ఛిద్రమై ఉండేది. ఇప్పుడు మనం చూస్తున్న "కాలుతున్న పూతోట"లలో భాగమయ్యేది. చరిత్రను స్మరించుకోవడం ఆత్మాభిమానానికి ప్రతీక. భారత ప్రభుత్వ ఉత్తర్వుల తరువాత మహారాష్ట్ర- కర్ణాటక మాదిరిగా అధికారికంగా విమోచన ఉత్సవాలను నిర్వహించి ఈ పోరాట ఘట్టాలను పాఠ్యాంశాలలో చేర్చాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. నిరంకుశ నిజాంకు వ్యతిరేకంగా వరంగల్ జిల్లా బైరాన్ పల్లిలో, పరకాలలో, వరంగల్ ఖిల్లా తదితర ప్రాంతాల్లో రజాకార్లు మారణహోమాన్ని సృష్టించారు. ఎన్నో గ్రామాలలో హైదరాబాదు సంస్థాన విమోచన కొరకు వేలాదిమంది రక్తతర్పణం చేశారు. అసలు హైదరాబాదు సంస్థానంలో బ్రిటీష్ వారికీ, నిజాంకు మధ్య జరిగిన ఒప్పందానికి వ్యతిరేకంగా 1800 సంవత్సరంలోనే పోరాటం పురుడుపోసుకుంది. ఈ పోరాటమే క్రమంగా స్వాతంత్ర సాధన వరకు కొనసాగింది. కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీ, మాతృభాషా నిషేధం, మత మార్పిడులు, పేదరికంతో విలవిలలాడుతున్న జీవన విధానాలపైన, రాబందుల్లా పీక్కుతింటున్న అరాచక శక్తులమీదా తమదైన పోరాటాన్ని ఎందరో మహనీయులు ఎంచుకున్నారు, ప్రాణత్యాగం చేసినారు. రాంజీ గోండ్ - కొమురం భీం తదితర గోండ్ వీరులు పోరాటం ప్రఖ్యాతిగాంచింది. 1857 జూలై 17న మౌల్వి అల్లాఉద్దిన్, తుర్రేభాజ్ ఖాన్ నాయకత్వంలో 500లకు పైగా ఉన్న "రోహిల్లా" దళం కోటీలో గల బ్రిటీష్ ప్రెసిడెన్సీపై దాడిచేసింది. ఫలితంగా తుర్రేభాజ్ ఖాన్‌ను హతమార్చి శవాన్ని తలక్రిందులుగా వేలాడదీశారు. అల్లాఉద్దిన్ అండమాన్ జైల్లో 1884లో కన్నుమూశాడు. ఇతడే అక్కడి కారాగారంలో శిక్ష అనుభవించిన ఏకైక హైదరాబాదు ఖైదీ. నిద్రాణమైన జనంలో ఉద్వేగాన్ని నింపి ఉరకలెత్తించిన చైతన్యవంతుల పేర్లు ఎన్ని ప్రస్తుతించినా ఇంకా మిగిలిపోతాయి. భారతదేశం శరీరమైతే హైదరాబాదు సంస్థానం ఒక గుండె లాంటిదని అది వేరుగా ఉండిపోకూడదని నినదించిన ఇమ్రోజ్ పత్రికా సంపాదకుడు షోయబుల్లా ఖాన్‌ను రజాకార్లు 22.08.1948న దారుణంగా హత్యచేశారు. ఈ సంఘటన నెహ్రూ ప్రభుత్వాన్ని కదిలించింది. నిజాం పాలనకు వ్యతిరేకంగా రాస్తే చేతులు నరికేస్తాం అని రజాకర్ల నాయకుడు ఖాసిం రజ్వి రంకెలేసినా షోయబ్ వెనుకడుగు వేయలేదు. మతసామరస్యాన్ని కాపాడడానికి విశ్వప్రయత్నం చేసాడు, ఎత్తిన కలాన్ని దించలేదు. 1931లో కాన్పూర్‌లో గణేష్ శంకర్ విద్యార్థి "ప్రతాప్" అనే పత్రికా సంపాదకున్ని మతవాద శక్తులు ఇలాగే పొట్టన పెట్టుకున్నాయి. సంపాదకులుగా ఉండి మత సామరస్యానికి, దేశ స్వాతంత్రం కోసం చనిపోయిన వారిలో ఒకరు ఉత్తరప్రదేశ్ వారైతే, రెండవవారు మన హైదరాబాదీయుడు. గణేష్ శంకర్ విద్యార్థి పేరిట అనేక పుస్తకాలు ప్రచురించబడ్డాయి. ప్రభుత్వం తరుపున ఆయన పేరిట కాలేజీలు స్మారక కట్టడాలు వెలిసినాయి. మన షోయబుల్లా ఖాన్ పేరు కనీసం మన పిల్లలు చదువుకోవడానికి పాఠ్యాంశాలలోనైనా చోటుకు నోచ కోలేదు. ట్యాంక్‌బండ్‌పైన ఆయన విగ్రహ ప్రతిష్టకు స్థలం దొరుకలేదు. హైదరాబాద్ సంస్థాన విమోచన చరిత్ర స్ఫూర్తికి అనుగుణంగా మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు ఏవిధంగానైతే అధికారికంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నాయో అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని, అందరు తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అంకితం కావాలని ఆశిద్దాం.

# చైనాలో దర్శకత్వం.. దుబాయ్‌లో స్క్రీన్‌ప్లే..

# తెలంగాణ నుంచి చేతులు మారుతున్న వందల కోట్లు



### తెలంగాణలో కమీషన్ ఖాతాలు..
### కోట్లల్లో డబ్బులు
### మ్యూల్ ఖాతాల డబ్బంతా క్రిప్టోగా మార్పు
### చైనా, దుబాయ్‌లలో కింగ్‌పిన్‌లు
### చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు

చట్టవిరుద్ధంగా సంపాదిస్తున్న డబ్బును తమ ఖాతాలకు చేరవేసేందుకు సైబర్ మోసగాళ్లు కొత్తమార్గాన్ని ఎంచుకున్నారు. కమీషన్ల ఆశ చూపుతూ మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్ ద్వారా కోట్లు దారి మళ్లిస్తున్నారు. ఇందుకు తెలంగాణను కేంద్రంగా ఎంచుకొని ఇక్కడి అమాయకులను ఇరికిస్తున్నారు.

హైదరాబాద్,: తెలంగాణ నుంచి వందల కోట్లు చేతులు మారుతున్నాయి. రాష్ట్రంపై ప్రత్యేక దృష్టిసారించిన సైబర్ నేరగాళ్లు.. మనవాళ్లను నమ్మించి మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్ తీయించి.. ప్రతిరోజూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. ఆ కొల్లగొట్టిన డబ్బును ఏకంగా క్రిప్టోలోకి మార్చి.. సైబర్ కింగ్‌పిన్‌లకు పంపుతున్నారు. ఈ తతంగమంతా మొన్నటి వరకు రహస్యంగా జరిగినా.. ఇటీవల సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఈ స్కామ్‌ను బయటపెట్టారు. హైదరాబాద్ కేంద్రంగా కొన్ని అనుమానాస్పద బ్యాంకు ఖాతాల నుంచి భారీగా డబ్బులు విత్ డ్రా అయిన ఘటనలు బ్యాంకు అధికారుల దృష్టికి రావడంతో.. వారు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సమాచారం ఇచ్చారు. కొత్త తరహా మోసాలపై లోతుగా విచారించడంతో చైనా, దుబాయ్‌లో ఉంటున్న కింగ్‌పిన్‌లు ఈ సైబర్ రాకెట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్నారు. ఈ స్కామ్‌ను ఎలా చేపట్టాలో చైనా కింగ్‌పిన్‌లు బోధిస్తుండగా దుబాయ్‌లో ఉండే మరికొందరు హైదరాబాద్‌లోని సైబర్ స్లీపర్‌సెల్స్‌తో పక్కాగా అమలయ్యేలా చూస్తున్నారు.

### మనోళ్లు సమిధలా నేరస్తులా

దుబాయ్, చైనా కింగ్‌పిన్‌లు చెప్పిట్టుగా కమీషన్ల కోసం కరెంట్ బ్యాంకు అకౌంట్లు తీయిస్తున్న తెలంగాణకు చెందిన సైబర్ స్లీపర్‌సెల్స్ సమిధలుగానే సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. పేదలను గుర్తించడం, వారి ద్వారా అకౌంట్లు ఓపెన్ చేయించి, కమీషన్లు ఇవ్వడం, ఆ డబ్బును క్రిప్టోగా మార్చడంలోనూ వీళ్లే కీలకంగా ఉండటంతో నేరస్తులుగా కూడా పరిగణిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్న ఈ మ్యూల్ అకౌంట్ల వ్యవహారంపై దృషి సారించి, లావాదేవీల వివరాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సైబర్ నేరాల ద్వారా సంపాదించిన రూ.175 కోట్లను హైదరాబాద్‌లోని శంషీర్‌గంజ్ ఎస్‌బీఐ బ్రాంచ్ నుంచి పలు దఫాలుగా విత్‌డ్రా చేసి, క్రిప్టోగా మార్చిన సైబర్ రాకెట్‌లో కీలకమైన కింగ్‌పిన్‌లను అరెస్టు చేసేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నట్టు చెబుతున్నారు.

### అత్యాశతో కోట్లు నష్టం

హైదరాబాద్‌కు చెందిన ఓ బాధితుడు రూ.8.6 కోట్లు మోసపోయిన ఘటన మరువక ముందే.. ఓ వృద్ధుడి నుంచి ఏకంగా రూ.13.26 కోట్లను కొల్లగొట్టారు. సామాన్యుల నుంచి చిల్లరే వస్తుండటంతో.. కొత్తగా ఆన్‌లైన్ వేదికగా స్టాక్‌లో పెట్టుబడులు పెట్టేవారి ఖాతాల్లో లక్షలు, కోట్ల రూపాయలు ఉండటంతో వారినే లక్ష్యంగా చేసుకుంటున్నారు. చిటాల పేరిట మెసేజ్‌లు పంపి, నకిలీ సైట్‌ల లింకులు పెట్టి ఉన్నది మొత్తం ఊడ్చేస్తున్నారు. పెట్టుబడి పెట్టడానికి ఆకర్షితులైతే ఆపరేటర్లు మొదట్లో డబ్బును మోసపూరిత వ్యక్తి తాలూకు బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారు. ఈ విధంగా నమ్మించి తమ ప్రీమియం, వీఐపీ ఛానెళ్లకు సభ్యత్వాన్ని పొందాలని ఒత్తిడి చేస్తారు. తద్వారా మరిన్ని ఎకువ లాభాలు వస్తాయని హామీ ఇస్తుంటారు.